RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం




PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 94 గురువారం, జూలై 24, 2025, పేజీలు - 8 వెల : 3/-

# ఉపరాష్ట్రపతిగా బండారు దత్తాత్రేయ

## ప్రతిపాదించిన : రేవంత్ రెడ్డి

న్యూ ఢిల్లీ : ఉప రాష్ట్రపతిగా తెలంగాణకు చెందిన బండారు దత్తాత్రేయకు అవకాశం కల్పించాలని ఎన్డీఎ కూటమిని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.. ఆయన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తే తాను ఇండియా కూటమి నేతలతో మాట్లాడాతానని అన్నారు.. ఢిల్లీలో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ, దత్తాత్రేయకు ఆ పదవి ఇస్తే బిసిలకు, తెలుగు ప్రజలకూ న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు..బీసీలకు కేసీఆర్ అన్యాయం చేశారు.ఒక వర్గం పేరు చెప్పి తెలంగాణలో బీసీ రిజర్లేషన్లపై బీజేపీ మొండి వాదనను తెరపైకి తీసుకొస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవాలని కుట్రలు చేస్తున్న వాళ్లే సందేహాలను లేవనెత్తుతున్నారని కామెంట్ చేశారు. తెలంగాణలో సెప్టెంబర్ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిందని.. కేంద్ర త్వరగా రిజర్వేషన్ల బిల్లును ఆమోదిస్తే.. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని కుండబద్దలు కొట్టారు. మూడు రైతు వ్యతిరేక చట్టాల విషయంలో ఏం జరిగిందో అందరూ చూశారని, రైతు చట్టాల రద్దు స్ఫూర్తిగా బీసీ రిజర్వేషన్ల చట్టం ఆమోదం కోసం పోరాడుతామని అన్నారు. ముస్లింల పేరుతో



మరోసారి భావోద్వేగ రాజకీయాలు చేయాలని బీజేపీ చూస్తోందని.. తాము కల్పించే రిజర్వేషన్లలో మతం ప్రస్తావనే లేదని అన్నారు. బీసీలకు అన్యాయం చేసేలా గతంలో కేసీఆర్ పంచాయతీ రాజ్ చట్టానికి సవరణలు చేశారని, కానీ, తాము సామాజిక వెనుకబాటు ఆధారంగానే రిజర్వేషన్లు కల్పించ ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.బిల్లును వెంటనే ఆమోదించాల్సిందేతెలంగాణ ప్రభుత్వం పంపిన రిజర్వేషన్ల బిల్ ఆమోదించకుండా ఆలస్యం చేస్తున్నారని కేంద్రంపై విరుచుకుపడ్డారు రేవంత్ . విద్య ఉపాధి అంశాలతో పాటు, స్థానిక సంస్థల రిజర్వేషన్ల రెండు బిల్లులను ఆమోదించడం లేదన్నారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవని.. మతాలు ప్రాతిపదిక కాదన్నారు. వెనుకబాటు తనమే తమ ప్రాతిపదిక అని స్పష్టం చేశారు.దీనిపై మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలను కలుస్తామని తెలిపారు.. సర్వే వివరాలు వివరిస్తామని స్పష్టం చేశారు. తమ తరఫున పార్లమెంట్ లో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరతామన్నారు. రేపు సర్వే కోసం జరిగిన ప్రక్రియ పై కాంగ్రెస్ ఎంపీలకు వివరిస్తామని వెల్లడించారు. జనగణనలో కుల గణన చేర్చాలని.. జనగణనలో కులగణన ఎలా చేయొచ్చు.. దేశానికి తెలంగాణ మోడల్ గా నిలిచిందో వివరిస్తామన్నారు. తాము చేసిన సర్వే దేశానికి రోల్ మోడల్ అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి తమ కార్యాచరణ సిద్ధం చేశామని వెల్లడించారు. కేంద్రం రిజర్వేషన్లను ఆమోదించాలని.. అందుకే కేంద్రం పై ఒత్తిడి తేవాలన్నారు. అవసరం అయితే కూటమి నేతలను కూడా కలుస్తామని చెప్పారు.

## బండి సంజయ్, ఈటెల వివాదం పై ఎంపీ అరవింద్ షాకింగ్ రియాక్షన్



ఢిల్లీ: కేంద్రమంత్రి బండి సంజయ్మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ వివాదంపై కీలక వ్యాఖ్యలు చేశారు బీజేపీ ఎంపీ ధర్మపురి అరవిండ్ బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల్లో నేతల మధ్య ఉన్న వైరంపై కూడా ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఎంపీ అరవింద్ ఢిల్లీ వేదికగా మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌లో రాజగోపాల్ రెడ్డి ఏం చేస్తున్నాడు.. ఆ పార్టీ హై కమాండ్ ఏం చేస్తోంది. అలాగే కొండా మురళి, కొండా సురేఖలు ఏం చేస్తున్నారు. బీఆర్ఎస్‌లో కవిత, కేటీఆర్ ఏం చేస్తున్నారు. పార్టీ అన్నాక కొన్ని వివాదాలు నడుస్తూ ఉంటాయి. బీజేపీ పాత అధ్యక్షుడు, కొత్త అధ్యక్షుడు కలిసి ఈటెల రాజేందర్, బండి సంజయ్‌ల విషయంలో కూర్చోని మాట్లాడాలని సూచించారు ఎంపీ అరవింద్.అవసరమైతే బీజేపీ అధిష్టానం పెద్దలు మాట్లాడాలని చెప్పుకొచ్చారు. ఈటెల, బండి సంజయ్‌ల విషయంలో బీజేపీ కేంద్ర హై కమాండ్ నోడల్ ఎంక్వైరీ కమిషన్ వేసుకోవాలని సూచించారు. రాజాసింగ్ ఎక్కడున్నా తాము గౌరవిస్తామని.. ఆయన ఐడియాలాజికల్ మ్యాప్ అని అభివర్ణించారు. ఆయన సస్పెండ్ కాలేదని.. రిజైన్ చేశారని గుర్తుచేశారు. రాజాసింగ్ రేపు పార్టీ సభ్యత్వం కోసం మిస్డ్ కాల్ ఇస్తే మెంబర్‌షిప్ తీసుకోవచ్చని సూచించారు. కొన్ని విషయాల్లో మనస్థాపం చెంది రాజాసింగ్ రాజీనామా చేశారని చెప్పుకొచ్చారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు ఒక్కొక్కరికి రెండు నియోజకవర్గాల బాధ్యతలు ఇవ్వాలని కోరారు ఎంపీ అరవింద్.ఎంపీలు పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలని.. ఫలితం చూపించకపోతే పక్కకు పెట్టాలని అన్నారు. ఏ పార్టీకైనా కార్యకర్తలు కీలకమని తెలిపారు. కారకర్తలు, నాయకులు అయ్యే సమయం ఇదని ఉద్ఘాటించారు. ఇందూరు జిల్లాలో జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని తాము గెలుస్తున్నామని జోస్యం చెప్పారు. తెలంగాణలో వచ్చేవి కార్య కర్తల కోసం జరిగే ఎన్నికలని.. బీజేపీ శ్రేణులు ఈ విషయాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచించారు. తమ కార్యకర్తలను నాయ కులుగా చేయాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలనిఎంపీధర్మపురిఅరవింద్‌పిలుపునిచ్చారు

## కాల్పుల విరమణకు తానే కారణమని


### ట్రంప్ 25 సార్లు అన్నారు అయినా ప్రధాని మౌనం వీడట్లేదు : రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ,: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ కు తాను మధ్యవర్తిత్వం వహించినట్లు అమెరికా అధ్య క్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే చెప్పుకుంటు న్నప్పటికీ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాత్రం మౌనం వీడట్లేదంటూ విమర్శించారు. ట్రంప్ వ్యాఖ్యలపై కేంద్రం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.పార్లమెంట్ వెలుపల విలేక రులతో



రాహుల్ మాట్లాడుతూ.. 'భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ చేయించింది నేనే అని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 25 సార్లు చెప్పారు. కాల్పుల విరమణ చేయించడానికి అసలు ట్రంప్ ఎవరు..? అది ఆయన పని కాదు. కానీ, ఈ విషయంపై ప్రధాని ఒక్కసారి కూడా సమాధానం ఇవ్వలేదు. మౌనంగా ఉంటు న్నారు. ఎందుకంటే అదే నిజం కాబట్టి' అని వ్యాఖ్యానించారు.

## ఏపీ ఈఏపీసెట్ సీట్ల కేటాయింపు జాబితా విడుదల




ఏపీ: లోని ఇంజినీరింగ్ కాలేజీల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఈఏపీసెట్ 2025 కౌన్సెలింగ్ తుది విడుత సీట్ల కేటాయింపు పూర్తయింది. ఈ మేరకు జాబితాను ఏపీ ఉన్నత విద్యా మండలి బుధవారం నాడు విడుదల చేసింది. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం..

## ఇది మునిగిపోతున్న పడవ కాదు

### ఆనాడు అన్నవారికి ఈ రోజు సమాధానం -డిప్యూటీ సిఎం భట్టి



హైదరాబాద్, : తాము మహాలక్ష్మి పథకం ప్రారంభించినప్పుడు మునిగిపోతున్న పడవ ఎందుకు ఎక్కుతారని ప్రతిపక్షాలు అన్నాయని, మునిగిపోతున్న పడవ కాదు అనిబదులిచ్చామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. '200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ పండగ కార్యక్రమాలు ఏర్పాటు చేసింది. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2023 డిసెంబర్ 9న ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం. 200 కోట్ల ఉచిత మహిళా ప్రయాణికులు 6680 కోట్లు ఆదా చేసుకున్నారు వారికి శుభాకాంక్షలు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా మీ చార్జీలను ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. వచ్చిన ఆదాయం ద్వారా కొత్త బస్సులు కొనుగోలు చేసే స్థాయికి ఆర్టీసీ ఎదిగిందని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు 2400 కొత్త బస్సులు కొనుగోలు చేసినట్లు చెప్పారు.ఆక్యుపెన్సీ రేషియో 97 శాతానికి పెరిగింది : మంత్రి పొన్నం ప్రభాకర్ ఒకప్పుడు ఆర్టీసీ ఆక్యుపెన్సీ రేషియో 62 శాతం ఉంటే.. ఇప్పుడు 97 శాతంకి పెరిగిందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాలుష్య రహిత హైదరాబాద్‌గా మార్చడానికి నగరంలో ఉన్న 2800 బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురావాలని ఆర్టీసీ కసరత్తు చేస్తోందన్నారు. ఇప్పుడు ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయని చెప్పారు. ఇప్పటికే 3000 ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులకు ఆర్డర్ ఇచ్చారన్నారు. ఇప్పటికే 11 శాతం ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులు వచ్చాయని, దానిని పెంచుకుంటూ పోతున్నా మన్నారు. మహాలక్ష్మి పథకం విరివిగా ఉపయోగించి 200 కోట్ల ప్రయాణాలు పూర్తి చేసు కొని మీరు అనేక ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకున్నారన్నారు. నగరాల్లో పనికి ఉపయోగించుకున్నారు, అవసరాల నిమిత్తం వివిధ ప్రాంతాలకు వెళ్ళారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల కోట్ల రూపాయలతో రోడ్ల మరమ్మతులు ,అభివృద్ధి చేయడానికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నారన్నారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లు

### ఆమోదించకుండా అడ్డుకొంటున్న కేంద్రం

న్యూఢిల్లీ, జులై 23: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ 30లోగా నిర్వహించాలని నిర్ణయించామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లను కేంద్రం ఆమోదిస్తేనే.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీన వర్గాలకు న్యాయం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. దేశ రాజధాని న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. బీసీ కుల గణన విజయవంతంగా నిర్వహించామన్నారు. బీసీ కుల గణనతో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. ఈ సర్వే ద్వారా 3.55 కోట్ల మంది వివరాలు సేకరించామని తెలిపారు.గత వందేళ్లుగా వాయిదా పడిన కుల గణనను నెల రోజుల్లోనే పూర్తి చేశామని వివరించారు. తెలంగాణ అసెంబ్లీలో రెండు తీర్మానాలు చేసి పార్లమెంట్‌కు సైతం పంపామని ఆయన గుర్తు చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు రూపొందించామన్నారు. స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి పంపామని తెలిపారు. కానీ ఈ బిల్లులను ఆమోదించకుండా జాప్యం చేస్తోందంటూ కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా నిప్పులు చెరిగారు.ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో పాటు పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమై.. కుల గణన, రిజర్వేషన్లపై చర్చిస్తామని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం రాహుల్ గాంధీ ద్వారా కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. అలాగే మిగతా పక్షాలను



కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తామని చెప్పారు. కేంద్రం మెడలు వంచి అయినా సరే బీసీ రిజర్వేషన్లు సాధిస్తామని ప్రకటించారు. అలాగే పార్లమెంట్ ఉభయ సభల్లోని కాంగ్రెస్ ఎంపీలను కలిసి.. వారికి సైతం ఈ రిజర్వేషన్లపై వివరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.అయితే బీసీ రిజర్వేషన్లపై తెలంగాణలోని బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు వాదన వింతగా ఉందన్నారు. మీరు ఇచ్చిన హామీలను మీరే అమలు చేసుకోవాలంటున్నారని.. అంటే కాంగ్రెస్, బీజేపీకి వేర్వేరు రాజ్యాంగాలు ఉంటాయా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారంటూ బీజేపీ నేతలపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలో ముస్లిం రిజర్వేషన్లు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు సాకులు వెతుకుతున్నారంటూ ఆ పార్టీ నేతల తీరును ఎండగట్టారు.

## మూడో రోజూ రభసే

### చర్చలు ప్రారంభం కాకుండానే ఉభయసభలు వాయిదా

న్యూ ఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడి, ఓటర్ల జాబితా సవరణ అంశాలు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను కుదిపేస్తున్నాయి. సమావేశాలు ప్రారంభమైన వరుసగా మూడోరోజైన బుధవారం కూడా ఉభయసభలు అట్టుడికాయి. ప్రతిపక్షాల ఆందోళనలతో ఎలాంటి చర్చ జరగ కుండానే ఉభయసభలు వాయిదా పడ్డాయి. ఎగువ సభ, దిగువ సభ ఉదయం 11 గంట లకు వాయిదా పడ్డాయి. ఉదయం 11 గంట లకు ఉభయసభలు మొదలవగానే.. బీహార్‌లో



కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ పేరుతో చేపట్టిన ఓటర్ల జాబితా సవరణపై ప్రతిపక్ష ఎంపీలు నిరసన గళం వినిపించారు. ఎన్నికలకు కేవలం రెండు నెలల ముందు ఆగమేఘాల మీద ఓటర్ల జాబితాను సవరించడం ప్రజాస్వామ్య విరుద్ధమని వారు మండిపడ్డారు. ఎన్నికల వేళ బీజేపీ వ్యతిరేక ఓటర్లను జాబితా నుంచి తొలగించేందుకు ఎన్నికల సంఘం కేంద్రంతో కలిసి కుట్రకు తెరలేపిందని ఆరోపించారు. తీరా ఎన్నికల ముందు ఓటర్ల జాబితాను సవరించడం ఈ మధ్య కాలంలో పరిపాటిగా మారిందని వారు విమర్శించారు. ఓటర్ల జాబితా సవరణతోపాటు పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్‌పై చర్చకు డిమాండ్ చేశారు. దీంతో ఉభయసభల్లో గందరగోళం నెలకొంది ఇండియా కూటమి ఎంపీల ఆందోళనలతో సభా కార్యకలాపాలు ముందుకు సాగడం లేదు. సభ్యులు ఎంతకూ తగ్గకపోవడంతో లోక్‌సభ, రాజ్యసభ రేపటి వాయిదా పడ్డాయి. ఉదయం 11 గంటలకు ఉభయ సభలు తిరిగి సమావేశం కానున్నాయి

## జలాశయానికి భారీ వరద



నంద్యాల : నంద్యాల జిల్లాలోని శ్రీశైలం జలాశ యం ఈ ఏడాది మరోసారి నిండుకు ఒడలా మారింది. ఎగువ ప్రాంతాల నుండి కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ జలాశయంలోకి ప్రవహి స్తుండటంతో అధికారులు జలాశయ గేట్లను ఎత్తి సాగరకు నీటిని విడుదల చేస్తు న్నారు. ప్రస్తుతం జలాశయంలోకి 76,739 క్యూసెక్కుల నీరు చేరుతోంది. పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం జలాశయం 883.70 అడుగులకు చేరుకుంది గతంలో జూలై 8న సీఎం నారా చంద్రబాబు నాయుడు శ్రీశైలంలో కృష్ణమ్మకు జలహారతి ఇచ్చి నాలుగు గేట్లను ఎత్తి నీరు వదిలారు. తర్వాత వరద తగ్గడంతో జూలై 15న గేట్లను మూసివేశారు.

## మాయపట్నం ప్రజలకు

### తక్షణ సాయం చేయండి - కలెక్టర్ కు పవన్ ఆదేశం

వెలగపూడి : కాకినాడ జిల్లా ఉప్పాడ తీరంలో రాకాసి అలల ఉద్ధృతి కారణంగా మాయపట్నం గ్రామం జలమయం కావడంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెంటనే స్పందించారు. మాయపట్నం గ్రామంలోని ప్రజలకు తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని కాకినాడ జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. కాకినాడ జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులతో పవన్ వర్చువల్ గా సమీక్ష నిర్వహించారు. అధికారులు అక్కడి ప్రస్తుత పరిస్థితిని వివరిస్తూ, మాయపట్నం వద్ద అలల తాకిడి తీవ్రంగా ఉండటంతో అనేక ఇళ్ళు నీట మునిగినట్లు తెలిపారు.దీనిపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి, వరద బాధితులకు అవసరమైన అన్ని రకాల సహాయక చర్యలు అందించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా, వారికి ఆహారం, పాలు, మరియు మంచి నీరు తక్షణమే అందించాలని ఆదేశించారు. అంతేకాకుండా, ఎలాంటి



ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు వైద్య సిబ్బందిని, ఔషధాలను అందుబాటులో ఉంచుకోవాలని దిశానిర్దేశం చేశారు.రానున్న రోజుల్లో భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. గతంలో అక్కడి తీరంలో చేపట్టిన రక్షణ చర్యలు, నిర్మించిన రక్షణ గోడ, జియో ట్యూబ్ గురించి కూడా ఉప ముఖ్యమంత్రి ఆరా తీశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటమే ప్రభుత్వ ప్రాధాన్యత ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్

హైదరాబాద్, : నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ది పేట, వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయన్న వాతా వరణశాఖ.. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫా బాద్, మంచిర్యాల, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరు పులు, బలమైన ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు పడే



సూచనలున్నాయని చెప్పింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచి ర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్ద పల్లి, జయ శంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్త గూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది.

## నీట్‌లో స్థానిక కోటాపై

### తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

హైదరాబాద్: తెలంగాణ స్థానికత వివాదానికి పరిష్కారం వెతకాలని విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయొద్దని తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణని ఆగస్టు 5వ తేదీకి సుప్రీం కోర్టు వాయిదా వేసింది. నీట్ పరీక్ష రాయడానికి ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదివితేనే స్థానికత వర్తిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు విధించింది. ఈ నిబంధనలు చెల్లవంటూ గత ఏడాది తెలంగాణ హైకోర్టు తీర్పు వెల్లడించింది.హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేసింది తెలంగాణ ప్రభుత్వం. గత ఏడాది మాత్రం పిటీషనర్లకు మినహాయింపు ఇచ్చింది తెలంగాణ ప్రభుత్వం. ఈ ఏడాది తమకు కూడా స్థానికత నిబంధనల




నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు విద్యార్థులు. తెలంగాణలో పుట్టి పదోతరగతి వరకు చదివినా స్థానిక కోటా దక్కడం లేదని పిటీషన్‌లో పేర్కొన్నారు విద్యార్థులు. 11,12వ తరగులు చదవని కారణంగా నీట్‌లో స్థానిక కోటా దక్కక నష్టపోతున్నామనితెలంగాణ విద్యార్థులు సుప్రీంకోర్టుకి

# శంకపల్లి మండల కేంద్రంలో విద్య సంస్థల బంధు విజయవంతం

**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** శంకర్పల్లి మండల కేంద్రంలో విద్యాసంస్థల బంద్ బుధవారం రోజు విజయవంతం ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ శంకపల్లి మండల కేంద్రంలో ఉన్న ప్రైవేట్ స్కూలు మరియు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సైతం బందుకు మద్దతు తెలిపారని అన్నారు.ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డీఈవో, పోస్టులు భర్తీ చేయాలి అని. ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి. పెండింగ్ స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు మౌళిక సదుపాయాలు కల్పించి, నిధులు ఇవ్వాలని అన్నారు. పెండింగ్ మెస్, కాస్మోటిక్ ఛార్జీలను విడుదల చేయాలి. అద్దె భవనాలలో నడుస్తున్న వసతి గృహాలకు స్వంత




భవనాలు నిర్మించాలని. గురుకులాలలో అశాస్త్రీయంగా తీసుకు వచ్చిన సమయపాలనను మార్చాలని. బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి. ఎయిడెడ్ పాఠశాలలకు పెండింగ్ నిధులు ఇవ్వాలి. విద్యార్థులకు ఆర్టీసిలో ఉచిత



బస్పాసులు ఇవ్వాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్, లెక్చరర్ పోస్తులు భర్తీ చేయాలి ఈ పి-2020 తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి అని అయినా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ శంకర్పల్లి నాయకులు హనుమంత్ , నవీన్, వరుణ్, వరుణ్ తేజ, అభిరామా , అల్తాఫ్, రాము, విష్ణువర్ధన్, అరవింద్, ఆకాష్, ఋషి, చరణ్ తేజ తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ పట్టణంలో 5వ వార్డ్ రోడ్డు దుస్థితి

**- గుంతల మయంగా మారిన ఆర్డీవో కార్యాలయ ప్రధాన రహదారి**
**కమిషనర్ సార్ జెర పట్టించుకోండి**





**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తూప్రాన్ పట్టణంలో నరకానికి దారి ఎటు ఉంటుంది అంటే అది తూప్రాన్ మున్సిపల్ పట్టణంలోని ఐదవ వార్డు లోని మోర్ సూపర్ మార్కెట్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు అని పట్టణ వాసులు చెబుతున్నారు, తూప్రాన్ ఆర్డీఓ కార్యాలయం కి వెళ్ళే ప్రధాన మార్గం వర్షాలకు భారీ గుంతలమయం కావడంతో చిన్నపాటి వర్షానికి వచ్చిన నీరు అందులో చేరి చుట్టూ ప్రక్కల శ్రీనివాస్ నగర్,విద్య నగర్,డబుల్ బెడ్ రూం ఇళ్లకు వెళ్ళే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు.బారీగా రోడ్డు గుంతల మయం కావడంతో అందులో వర్షపు నీరు చేరడంతో రాకపోకలకు తీవ్ర ఆటకం కలుగుతుందని కాలనీ వసూలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మరమత్తులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.ముఖ్యంగా ఆర్డీవో కార్యాలయంలో పనుల కోసం వెళ్ళే ప్రజలకు కూడా ఇది పెద్ద సమస్యగా మారిందని పలువురు కాలనీ వాసులు వాపోతున్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే లిప్రజా ప్రభుత్వ లక్ష్యం :

**- మంత్రి దామోదర్ రాజనర్సింహ .**

**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి జూలై 23**స్వయం సహాయక సంఘాల మహిళల కు ?64.81 కోట్లు చెక్కులు పంపిణి మహాలక్ష్మి పథకం ద్వారా 200 కోట్ల మంది మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో రూ 6680 కోట్ల లబ్ది.రాష్ట్రంలోనే మొదటి మహిళా శక్తి పెట్రోల్ పంపు సంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేశాం.రాష్ట్రంలోని మొదటిసారిగా 50 మంది మహిళలకు క్యాబ్ డ్రైవర్ల శిక్షణ కార్యక్రమం.విద్య, వైద్యం ,సామాజిక భద్రత, మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం . ఘనంగా మహిళా శక్తి సంబరాలు. స్వయం సహాయక సంఘం మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. బుధవారం చౌటకూర్ మండలం మండలం తార్దాన్ పల్లి చౌరస్తా లోని ఎంఎస్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన అందోల్ నియోజకవర్గం మహిళా శక్తి సంబరాలకు టీజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. మహిళల సంక్షేమం కోసం మహిళలను కోటీశ్వరులుగా చేయాలని లక్ష్యంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. చిన్న చిన్న వ్యాపారాలు చేస్తున్న మహిళలకు నూతన వ్యాపార అవకాశాలను కల్పిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా శక్తి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోనే మొదటి మహిళా శక్తి పెట్రోల్ పంపులు సంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేసినట్లు






తెలిపారు. ఈ పెట్రోల్ పంపు విజయవంతంగా నడుస్తున్నట్లు ప్రతిరోజు ఐదు నుండి ఆరు లక్షల టర్నోవర్ సాధించడంతోపాటు 16 మంది స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ పెట్రోల్ పంపు ద్వారా వివిధ రకాలుగా ఉపాధి పొందుతున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో మొదటిసారిగా మహిళా క్యాబ్ డ్రైవర్లుగా 50 మంది మహిళలకు శిక్షణ కార్యక్రమం జిల్లాలో పూర్తి చేసినట్లు తెలిపారు వీరందరికీ త్వరలో రాయితీపై కార్లు ఇప్పించేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మెప్మా అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వీటితోపాటు వ్యవసాయ రంగంలో పురుగుమందుల పిచికారి కోసం డ్రోన్ వినియోగంపై స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు . డ్రోన్ కొనుగోలు కోసం రూ.8 లక్షల వరకు స్వయం సహాయక సంఘాల మహిళలకు రాయతీరుణం అందజేసి రోడ్లు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా అందోల్ నియోజకవర్గం పరిధిలోని 9 మండలాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వం విడుదల చేసిన రాయితీ రుణాల చెక్కులను మంత్రి అందజేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా గడిచిన సంవత్సర కాలంలో 200 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయడం ద్వారా రూ .6680 కోట్ల రూపాయల లబ్ధి పొందినట్లు మంత్రి తెలిపారు. విద్య, వైద్యం ,సామాజిక భద్రత, మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు సాగుతుందని మంత్రి తెలిపారు . ఈ సందర్భంగా టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు . ఈ సందర్భంగా బ్యాంక్ లింకేజీ రుణాలు ?53.92 కోట్లు (516 సంఘాలకు),వడ్డీ లేని రుణాలు: ?10.38 కోట్లు (4538 సంఘాలకు),భీమా పరిహారాలు: ?51.30 లక్షలు (మొత్తం 32 సభ్యులకు),మొత్తం ఆస్తుల విలువ: ?64.81 కోట్లు చెక్కులు అందజేశారు. అర్హులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,డిఆర్డిఓ జ్యోతి , ఆర్ డి ఓ పాండు , ప్రజాప్రతినిధులు ,ఆందోల్ నియోజకవర్గం పరిధిలోని 9 మండలాల చెందిన మండల మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామ సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయంలో బిసోళ్ల సురేందర్ ప్రత్యేక పూజలు



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని హైదరాబాద్ రోడ్డు పక్కన గల అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తుడు బిసోల్ల సురేందర్ జయ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఆయనను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం ఆయన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ బిసోళ్ళ అశోక్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలి:

## శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్






**శంకర్‌పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో ఆయన మాట్లాడారు. వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇళ్ళను వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కార్మికునికి నష్టపరిహారం ఇప్పించిన.

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**
**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలో "ప్రేరనీ ఇండస్ట్రీస్" లో రంజన్ కుమార్ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి కంపెనీ లో పనిచేసేవారు, రోజులాగే కంపెనీ లో పనిచేస్తుండగా రంజన్ కుమార్ కు ఎడమ చేతి బొటనవేలు కాట్ వడం జరిగింది... వెంటనే అక్కడున్న తోటి కార్మికులు అలాగే కంపెనీ యొక్క యజమాన్యం హాస్పిటల్ కి తీసుకెళ్లి ట్రీట్మెంట్ చేయించి , రంజన్ కుమార్ అనే కార్మికుడిని ఇంటికి పంపించారు... ఆ తర్వాత పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని తగిన న్యాయం చేయాలని ఎన్నిసార్లు అడిగినా రంజన్ కుమార్ పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా కంపెనీ యజమాన్యం ఇబ్బంది పెడుతూ పంపించేవారు, అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు రంజన్ కుమార్ కు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన " ప్రేరణి ఇండస్ట్రీస్" కంపెనీ వద్దకు బయలుదేరి యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి రంజన్ కుమార్ కు




నష్టపరిహారం (ఒక లక్ష నలభై వేల) రూపాయలు ఇప్పించడం జరిగింది... కార్మికుడు రంజన్ కుమార్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు...

# సింగూరు ప్రాజెక్టు ను సందర్శించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**పుల్కల్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి జులై 23** సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల పరిధిలోని సింగూర్ ప్రాజెక్టు ను సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకాజ్ బుధవారం పరిశీలించారు ఎగువ ప్రాంతం నుండి వస్తున్న నీటి గురించి డ్యాం అధికారులను అడిగి తెలుసుకున్నారు రెండు రోజుల నుండి వర్షాలు కురుస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని అధికారులకు పోలీస్ సిబ్బందికి సూచించారు ప్రాజెక్టు వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పుల్కల్ ఎస్సై విశ్వజన్ కు ఆదేశించారు

# 'స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ సత్తా చాటాలి'



## రాబోయే స్థానిక ఎన్నికల పై భాజపా ఆధ్వర్యంలో మండలస్థాయి వర్క్ షాప్

**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్ జులై 23:** గుమ్మడిదల మండల కేంద్రం గుమ్మడిదల మున్సిపల్ పరిధిలో స్థానిక ఎన్నికల గురించి తెలంగాణ రాష్ట్ర భాజపా అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా రథసారథి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి సూచన మేరకు గుమ్మడిదల మండల అధ్యక్షులు కావలి ఐలేష్ ఆధ్వర్యంలో బుధవారం నాడు స్థానిక ఎలక్షన్స్ దృష్ట మండల స్థాయి వర్క్ షాప్ సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి మీనా గౌడ్ హాజరై ఈ యొక్క సమావేశం ముఖ్య ఉద్దేశాలను వివరిస్తూ దిశనిర్దేశం చేస్తూ కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని మండల స్థాయి పదాధికారులకు,శక్తి కేంద్రాల ఇన్చార్యులకు భూత్



అధ్యక్షులకు,బూత్ కమిటీ సభ్యులకు వివరించడం జరిగింది.ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ స్థానిక ఎలక్షన్లో భాజపా పార్టీ నుండి ప్రతి ఒక్క నాయకుడు ఎలక్షన్ లో నిలబడి పెద్ద ఎత్తున బిజెపి పార్టీకి ఎక్కువగా స్థానాలు తీసుకోని వచ్చేలా కృషి చెయ్యాలని అమే తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు సారా సుజలక్ష్మి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోముల్ల యాదగిరి, ఉపాధ్యక్షులు మొల్లగూడం సాయికుమార్, మండల కమిటీ సెక్రెటరీ ఆర్గనైజర్ సర్ రెడ్డి గారి వీరారెడ్డి, మండల కోశాధికారి రాజశేఖర్, పదాఅధికారుల మహిళ సెక్రెటరీ సుంకరి కవిత,అనిత, భూత్ అధ్యక్షులు కాను కుంట ముత్యాల గౌడ్, వెంకట్రామిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కుమ్మరి భాగయ్య,మహిళా కార్యకర్తలు తదిర్లు భారీగా పాల్గొన్నారు.

# శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి 108 దీపాల స్టాండ్లు అందజేత

**శంకర్‌పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**



శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దంలో శ్రీరాముడు ప్రతిష్టించిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి మంగళవారం కర్ణాటక రాష్ట్ర బీదర్ కి చెందిన లక్ష్మీ మెడికల్ జనరల్ స్టోర్ వారు 108 దీపాలు గల రెండు ఇత్తడి స్టాండ్లను అందజేశారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన వ్యాపారస్తులు మిరియాల మహేష్, సంగమేశ్వర్ లను ఆలయ నిర్వాహకులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్రపటాలను బహుకరించారు. కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్ అర్చకులు ప్రమోద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మేడ్చల్ బస్ డిపో నుండి దైవదర్శనాలకి ప్రత్యేక బస్సులు

## దైవదర్శిని టూర్ ప్యాకేజీ




**మేడ్చల్ వాస్తవ తెలంగాణ**
మేడ్చల్ డిపో నుండి మెట్రో డీలక్స్ బస్సు 26-07-2025(శనివారం ) రోజున స్పెషల్ బస్సు నడుస్తునట్టు డిపో మేనేజర్ శ్రీ సుధాకార్ చెప్పారు.. ఉదయం 7:00 %ప్రతీం% కి బయలుదేరి బద్రీనాథ్ టెంపుల్, చిర్యాల్ లక్ష్మి నర్సింహా స్వామి గుడి, వర్గల్ సరస్వతి గుడి, కొమురవెల్లి మల్లన్న గుడి మరియు భువనగిరి లోని స్వర్ణగిరి చూపించి రాత్రి 10:00 కి మేడ్చల్ డిపో కి వస్తుంది. పెద్దలకు రూ.600/- మరియు పిల్లలకు

# సదాశివపేట ఎం ఆర్ ఎఫ్. మెదక్ ప్లాంట్ లోని బి ఎం ఎస్ ఆవిర్భావ దినోత్సవం





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఎంఆర్ఎఫ్ మెదక్ ప్లాంట్ లో బి ఎం ఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా యూనియన్ ఏడు దశాబ్దాల నిబద్ధత అకుంఠిత దీక్ష భారత శ్రమిక లోకానికి బిఎంఎస్ భారత్ ముజూర్ సంఘం బిఎంఎస్ భారతదేశంలో ఒక ప్రముఖ కార్మిక సంఘంఅ ఇదే నెల జూలై 23-07- 1955 ప్రఖ్యాత జాతీయవాదిద్వైసర్ శ్రీ రాజ్ రెడ్డి జండా ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో ఎంఆర్ఎఫ్ ప్రధాన కార్యదర్శి శ్రవణ్ మరియు యూనియన్ నాయకులు హన్మంత్, సురేష్, జగన్ రెడ్డి, అంజి రెడ్డి, యాదగిరి గౌడ్, శ్రీకాంత్ గౌడ్.ఆంజనేయులు, స్వామిలక్ష్మన్.అక్బర్ కాశినాథ్ రెడ్డి, రఘు రెడ్డి మరియు పాల్గొన్నారు.

# పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్

**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**



వీరశైవ లింగాయత్ సమాజం పటాన్చెరు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం విశ్వశాంతి కై పటాన్చెరు నుండి బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయం వరకు నిర్వహించే 18వ మహా పాదయాత్ర పోస్టర్ ను బుధవారం సాయంత్రం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారు ఆవిష్కరించారు. విశ్వశాంతికై 18 సంవత్సరాలగా పాదయాత్ర నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇదే స్పూర్తితో ముందుకు కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# గర్భిణీ మహిళకు బాసటగా నిలిచిన ఆనంద్ కృష్ణారెడ్డి

**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:**
సుదూర ప్రాంతాల నుండి వచ్చి ఆరోగ్య సమస్యల్ని ఎలా పరిష్కరించుకోవాలో తెలియక అవస్థలు పడుతున్న ఓ మహిళకు బొల్లారం మున్సిపల్ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు కెజెఆర్






ఆనంద్ కృష్ణారెడ్డి బాసటగా నిలిచారు. ఇతర రాష్ట్రం నుంచి బ్రతుకుతెరువు కోసం వచ్చి గర్భవతిగా ఉన్న ఓ మహిళ వైద్య సదుపాయం ఎక్కడ అందుబాటులో ఉంటుందో తెలియక ఆనంద్ కృష్ణారెడ్డి సహాయం కోరింది. దీంతో ఆయన స్పందించి ఆమెను బొల్లారం మున్సిపల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఆశా వర్కర్ల దగ్గరకు తీసుకెళ్ళారు. ఆమెను వారికి అప్పగించి ఆమెకు వైద్య సదుపాయం కోసం సహకారం చేయాలని కోరారు. ఆమెకు వైద్య పరీక్షలు, మందులు ఇప్పించాలని, ఆమెకు ప్రసవం సమయంలో అన్ని విధాలా సహకారం అందించాలని చెప్పారు. అనంతరం ఆయన బయటకు వస్తుండగా అక్కడ ఉన్న గర్భవతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎవరికైనా ప్రసవం సమయంలో అత్యవసర పరిస్థితుల్లో వాహనం కావాలంటే తన సొంత వాహనం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, గర్భిణీ స్త్రీలను ఆసుపత్రికి తరలించడానికి తాను సిద్ధంగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. పిలవగానే తనను వెంటబెట్టుకొని తీసుకెళ్ళి వైద్య సదుపాయం కోసం ఏర్పాటు చేసిన ఆనంద్ కృష్ణారెడ్డి కి ఆ మహిళ కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫర్టిలైజర్ దుకాణాలపై ఆర్డీవో ఆకస్మిక తనిఖీ





**దుకాణాలలో పోలీస్, రెవెన్యూ బృందం ఆకస్మిక తనిఖీలు.**

**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** ఇటీవలే జరిగిన జిల్లా కలెక్టర్ ల కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి వర్యులు యూరియా గురించి వ్యవసాయ పనులకు వాడకుండా వేరే ఇతర కార్య కలాపాలకు వాడుతున్నారని ప్రస్తావించడంతో ఇట్టి విషయంలో జిల్లా కలెక్టర్ లకు ఆదేశాలు జారి చేయడం జరిగింది. అందుకు జిల్లా కలెక్టర్, మెదక్ గారి ఆదేశాలనుసారం తూప్రాన్ డివిజన్ మొత్తం లో అన్ని మండలాల్లో రెవెన్యూ బృందం 28 యూరియా దుకాణాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా ఆర్.డి.ఓ జయ చంద్రా రెడ్డి, డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐ రంగ కృష్ణ లతో కలిసి తూప్రాన్ పట్టణంలోని నటరాజ, ఆగ్రోస్ యూరియా పలు దుకాణాలపై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా షాపుల లైసెన్స్, నిల్వల రిజిస్టర్, విక్రయ ధరలు, నిల్వలు, మరియు నాణ్యత ప్రమాణాలపై సమగ్రంగా పరిశీలించారు.యూరియాను కొనుగోలు చేస్తున్న రైతులతో మాట్లాడి వారికి ఎదురయ్యే ఇబ్బందులను, యూరియాను ఎంత ధరకు కొన్నారు, రేటు కంటే ఎక్కువకు కొన్నారా అని ఆరాతీశారు.దుకాణాలన్నీ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడుతున్నట్లు గుర్తించబడినప్పటికీ, కొన్నిచోట్ల కొద్దిగా లోపాలు కనిపించాయని, ఈ లోపాలపై తగిన సూచనలు ఇచ్చారు. అలాగే, రైతులకు నష్టమయ్యే విధంగా ఎటువంటి అక్రమ విక్రయాలు జరపకూడదని కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే యూరియాను వినియోగించుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.రైతులకు నాణ్యమైన మరియు సమయానికి సరఫరా అయ్యే విధంగా యూరియా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అన్ని ఫెర్టిలైజర్ షాపు లలో అవసరానికి సరిపడ యూరియా ఉందని, బయట సృష్టించే పుకార్లను నమ్మొద్దని తొందరపడి ఎక్కువగా యూరియా కొనుగోలు చేయొద్దని ఆర్.డి. ఓ జయ చంద్రా రెడ్డి తెలిపారు. ఎస్ఐ శివానందం, వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలపై పలు శాఖల అధికారులు ఆకస్మిక తనిఖీలు



**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : ఇటీవలే జరిగిన జిల్లా కలెక్టర్ ల కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి యూరియా గురించి వ్యవసాయ పనులకు వాడకుండా వేరే ఇతర కార్య కలాపాలకు వాడుతున్నారని ప్రస్తావించడంతో ఇట్టి విషయంలో జిల్లా కలెక్టర్ లకు ఆదేశాలు జారి చేయడం జరిగింది. అందుకు జిల్లా కలెక్టర్, ఆదేశాలనుసారం మనోహరబాద్ మండలం లోని పలు యూరియా దుకాణాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా వ్యవసాయ శాఖ, రెవెన్యూ, పోలీస్ అధికారులు లతో కలిసి మండలంలోని యూరియా పలు దుకాణాలపై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా షాపుల లైసెన్స్, నిల్వల రిజిస్టర్, విక్రయ ధరలు, నిల్వలు, మరియు నాణ్యత ప్రమాణాలపై సమగ్రంగా పరిశీలించారు. యూరియాను కొనుగోలు చేస్తున్న రైతులతో మాట్లాడి వారికి ఎదురయ్యే ఇబ్బందులను, యూరియాను ఎంత ధరకు కొన్నారు, రేటు కంటే ఎక్కువకు కొన్నారా అని ఆరాతీశారు.దుకాణాలన్నీ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడుతున్నట్లు గుర్తించబ డినప్పటికీ, కొన్నిచోట్ల కొద్దిగా లోపాలు కనిపించాయని, ఈ లోపాలపై తగిన సూచనలు ఇచ్చారు. అలాగే, రైతులకు నష్టమ య్యే విధంగా ఎటువంటి అక్రమ విక్రయాలు జరపకూడదని కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే యూరియాను వినియోగించుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిం చారు.రైతులకు నాణ్యమైన మరియు సమయానికి సరఫరా అయ్యే విధంగా యూరియా అందుబాటులో ఉండేలా చూసు కోవాలని సూచించారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అన్ని ఫెర్టిలైజర్ షాపు లలో అవసరానికి సరిపడ యూరియా ఉందని, బయట సృష్టించే పుకార్లను నమ్మొద్దని తొందరపడి ఎక్కువగా యూరియా కొనుగోలు చేయొద్దని వ్యవసాయశాఖ అధికారులు హెచ్చరించారు,

# ఘనంగా సండ్రు శ్రీకాంత్ ఆధ్వర్యంలో అమ్మవారి పలహారం బండి ఊరేగింపు

**పాల్గొన్న మంత్రి వెంకట వివేక్ స్వామి.** తూప్రాన్ చేగుంట, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా చేగుంట లో సండ్రు శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ ఉజ్జయిని మహంకాళి ఫలహారం బండి ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గాంధీ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన వేదిక పై మంత్రి వింగ్ వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ రైతంగానికి ఏకకాలంలో రుమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు, 23 వేల కోట్లతో భారతదేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ సర్కార్ కి దక్కుతుందని పేర్కొన్నారు, చేగుంట మండల కేంద్రానికి



త్వరలోనే ఇంటిగ్రేటెడ్, ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు, దుబ్బాక నియోజకవర్గం కొరకు 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్టు వెల్లడించారు, రేవంత్ ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో కార్యక్రమాలు చేసిన విషయం మర్చిపోవద్దని అన్నారు, 9000 వేల కోట్ల రూపాయలతో సన్నబియ్యన్ని రేషన్ కార్డు హోల్డర్లకు అందజేస్తున్నట్లు తెలిపారు, తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ప్రాంతంలో వైద్యం విద్య అందరికీ అందే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు ప్రాణహిత చేవెళ్ల నీళ్లు మన ప్రాంతానికి రావాల్సినప్పటికీ రాలేవన్నారు అయినా ప్రతి ఇంటికి తాగునీటిని రేవంత్ సర్కార్ అందజేస్తుందని గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, చేగుంట మండల పార్టీ అధ్యక్షులు నవీన్ కుమార్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణవాసులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బొమ్మిడి శెట్టి హరిబాబు తో మాకు సంబంధం లేదు

**లబ్ధిదారులకు అండగా ఉంటానని హామీ ఇచ్చిన బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్..**

**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు** బొమ్మిడి శెట్టి హరిబాబు అనే వ్యక్తి గత కొన్నేళ్లుగా చింతల్ ఎమ్మెల్యే కార్యాలయంలో పనిచేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అతను నియోజకవర్గానికి చెందిన కొందరు లబ్ధిదారుల నుంచి సంక్షేమ పథకాలు ఇప్పిస్తానని లక్షల్లో డబ్బులు వసూలు చేశాడు. అయితే లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందకపోవడంతో హరిబాబును కార్యాలయంలోనే నిలదీశారు. అంతేకాకుండా అతనిపై జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా బుధవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఈ విషయంపై ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. బొమ్మిడి శెట్టి హరిబాబు అనే



వ్యక్తి గత రెండు సంవత్సరాల క్రితం చింతల్లోని తన కార్యాలయంలో పనిచేశాడని ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఆ సమయంలో అతను నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు ఇప్పిస్తానని డబ్బులు వసూలు చేసినట్టు ఎమ్మెల్యే కేపీ వివేకానంద దృష్టికి రావడంతో అతనిని సంవత్సరమున్నర క్రితమే విధుల నుండి తొలగించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆ సమయంలో లబ్ధిదారులకు అండగా ఉంటానని హామీ ఇచ్చినట్లు కూడా తెలిపారు. అంతేకాకుండా అతనిపై స్వయంగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేసినట్లు బిఆర్ఎస్ పార్టీ వీ విప్ , ఎమ్మెల్యే కెపి వివేకానంద్ తెలియజేశారు. కాబట్టి సంవత్సరన్నర క్రితం మావద్ద విధుల నుంచి తొలగించబడిన వ్యక్తి హరిబాబుతో నాకు కానీ, మా కార్యాలయానికి గానీ ఎటువంటి సంబంధం లేదని వివేకానంద్ పేర్కొన్నారు.

# ఎ గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా నిరుపేద కుటుంబానికి తెలంగాణ ఫుడ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాజీవ్ సాగర్ చేయూత అందించారు. బోడుప్పల్‌లో స్టీల్ ఫర్నీచర్ అండ్ వెల్డింగ్ వర్క్‌షాపును ఏర్పాటు చేయించారు.

**నల్గొండ జిల్లా** తుంగతుర్తి నియోజకవర్గంలోని మోత్కూరు మండలానికి చెందిన నరేశ్ కుటుంబం పొట్టకూటి కోసం హైదరాబాద్‌కు వలస వచ్చింది. అయితే సరైన ఉపాధి లేకపోవడంతో కుటుంబ పోషణ కోసం ఆ కుటుంబం ఇబ్బంది పడుతుంది. ఈ విషయం ఇటీవల తెలంగాణ ఫుడ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాజీవ్ సాగర్ దృష్టికి వచ్చింది. దీంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చిన గిఫ్ట్ ఏ స్మైల్ స్ఫూర్తితో ఆ కుటుంబానికి అండగా నిలిచారు. బోడుప్పల్‌లో స్టీల్ ఫర్నీచర్ అండ్ వెల్డింగ్ వర్క్‌షాపును ఏర్పాటు చేయించి, ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు మందాడి సంజీవ్ రెడ్డి, బీఆర్ఎస్



సీనియర్ నాయకులు నందికొండ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు రసాల మహేష్ యాదవ్, వేణు, ప్రకాష్ రెడ్డి, ఎస్-ఎస్ఏ ట్రస్ట్ చైర్మన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎపిపై విఫా తుపాన్ పడగ రెండు రోజుల పాటు విస్తారంగా వానలు



- **ఉప్పాడ సముద్రంలో ఎగిసిపడుతున్న అలలు**
- **కోతకు గురైన రోడ్లు .. మునిగిన మాయపట్నం**
- **ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలలో వానలు**
- **అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు**

**విశాఖ :** మరో 24 గంటల్లో ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. చైనా- హాంకాంగ్ లో బీభత్సం సృష్టించిన విఫా తుఫాన్..బంగాళాఖాతంలోకి ప్రవేశించిందని పేర్కొంది. తుఫాన్ కారణంగా రాబోయే రెండు రోజుల పాటు ఏపీలో భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది.తుపాన్ నేపథ్యంలో వచ్చే రెండు రోజులు ఏపీలో విస్తారంగా వర్షాలు, ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా, కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ, ఏలూరు, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, కృష్ణా, పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం తీరం వెంబడి గంటకు 60 కి.మీ గరిష్ఠ వేగంతో గాలులు వీస్తాయని తెలిపారు. మత్స్యకారులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.కాకినాడ తీరంలో ఎగిసిపడుతున్న అలలువిఫా తుపాన్ ప్రభావంతో ఉప్పాడ తీరంలో భారీగా అలలు ఎగిసిపడుతున్నాయి. సముద్రం ఉప్పొంగడంతో కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం మాయపట్నం గ్రామం జలమయంగా మారింది. సముద్రపు నీరు గ్రామంలోకి చొచ్చుకు రావడంతో 20 ఇళ్లు కూలిపోయాయని గ్రామస్తులు తెలిపారు. సముద్రపు నీరు దాదాపు 70 ఇళ్లలోకి చేరిందని, బయట అడుగుపెట్టే వీలులేకుండా పోయిందని వాపోయారు. తీర ప్రాంతంలో రక్షణ గోడలు, జియో ట్యూబ్ ధ్వంసం కావడం వల్లే గ్రామంలోకి సముద్రపు నీరు చేరుకుందని అధికారులు చెబుతున్నారు. మాయపట్నం గ్రామానికి చేరుకున్న అధికారులు సముద్రపు నీటిని వెనక్కి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారు.ఎన్టీఆర్ జిల్లాలో వానలు..ఏపీలో ఎన్టీఆర్ జిల్లా రాత్రంతా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి మైలవరంలో వాగులూ, వంకలూ ప్రవాహిస్తున్నాయి. మైలవరంలోని సూరిబాబు పేట, బాలయోగి నగర్ ప్రాంతాలకు వెళ్ళే రహదారులు కొండవాగు ఉధృతి పెరగడంతో జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ప్రధాన రహదారిపై నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారాయి. ఇక గత 24 గంటల్లో గుంటూరు, మాచర్ల, నర్సీపట్నంలో 7 సెంటీమీటర్ల అత్యధిక వర్షపాతం నమోదైందని అధికారులు పేర్కొన్నారు.

# ఆత్మకూర్ అటవీ శాఖలో రూ.4.37 కోట్ల కుంభకోణం ఇద్దరు అరెస్ట్



**నంద్యాల ::** నంద్యాల జిల్లా ఆత్మకూర్ అటవీ శాఖలో కోట్ల రూపాయల మోసం వెలుగులోకి వచ్చింది. అటవీ శాఖ డీఎఫ్ఓ సాయిబాబా ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్ పర్యవేక్షణలో పోలీసులు ఈ కేసును విచారించి మంగళవారం వివరాలను మీడియాకు వెల్లడించారు.డీఎస్పీ రామాంజి నాయక్ తెలిపిన వివరాల ప్రకారం, నల్లమల్ల అటవీ పరిధిలో రహదారుల వద్ద ఉన్న చెక్‌పోస్టుల ద్వారా వసూలు ఆదాయాన్ని రిటైర్డ్ ఏవో చాంద్ బాషా పక్కదారి పట్టించాడని తెలిపారు. అతను తన కుటుంబ సభ్యుల ఖాతాల్లోకి డబ్బులు బదిలీ చేసినట్టు పోలీసులు గుర్తించారు. ఆత్మకూరు పట్టణ సీఐ రాము ఈ కేసు దర్యాప్తు నిర్వహించారు.2017 నుండి 2024 జూలై 31 వరకు చాంద్ బాషా లింగాల గట్టు, శిఖరం చెక్‌పోస్టుల వద్ద వసూలు చేసిన డబ్బులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (మునుపటి ఆంధ్ర బ్యాంక్)లో జమ చేయాల్సి ఉండగా.. అవి తన స్నేహితులు, బంధువుల సహకారంతో దారి మళ్లించినట్టు డీఎస్పీ తెలిపారు. మొత్తం దుర్వినియోగం అయిన మొత్తం రూ.4,37,65,501 గా గుర్తించారు. ఈ మోసంలో ఇద్దరిని అరెస్ట్ చేసినట్టు తెలిపారు.కమిటీ ఏర్పాటు..కేసులో ఇంకా ఎంత కాజేశారో కనుగొనడానికి అమరావతి నుంచి ప్రత్యేక కమిటీని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఏర్పాటు చేసింది. బ్యాంకు నివేదిక, వార్షిక ఆడిట్ రిపోర్ట్‌ల ఆధారంగా పూర్తి వివరాలు బయటకు వస్తాయని డీఎస్పీ తెలిపారు. విచారణలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్, బ్యాంక్ అధికారులు, ఆడిటర్ల నిర్లక్ష్యం ఉన్నాయా అనే కోణంలో కూడా పరిశీలిస్తున్నట్టు చెప్పారు. నిర్లక్ష్యం కనిపిస్తే సంబంధిత అధికారులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ రామాంజి నాయక్ స్పష్టం చేశారు.

# ఐపీఎస్ అధికారి సంజయ్ బెయిల్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు




**న్యూఢిల్లీ, జులై 23:** ఏపీ సీఐడీ మాజీ చీఫ్ ఎన్ సంజయ్ ముందస్తు బెయిల్ రద్దుపై సుప్రీంకోర్టులో జస్టిస్ అమానుల్లా నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఏపీ హైకోర్టు 49 పేజీలతో ముందస్తు బెయిల్ ఇస్తూ తీర్పు ఇవ్వడంపై ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఏపీ హైకోర్టు సంజయ్ ముందస్తు బెయిల్ ఇచ్చే సమయంలోనే మొత్తం విచారణ జరిపినట్లుగా ఉందంటూ కీలక వ్యాఖ్యలు చేసింది.ఈ కేసుకు సంబంధించి ఒప్పంద పత్రం, ఇన్‌వాయిస్‌లను సమర్పించాలని ఆదేశించింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణ జులై 30వ తేదీకి వాయిదా వేసింది. అయితే అవినీతి జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తున్నా.. వాస్తవాలను పరిగణలోకి తీసుకోకుండా ఎన్ సంజయ్‌కు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసిందంటూ ఏపీ ప్రభుత్వ తరఫున ఏఎస్‌జీ ఎస్వీ రాజు.. జస్టిస్ అమానుల్లా దృష్టికి తీసుకువెళ్లారు.అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్‌గా ఎన్ సంజయ్ పని చేశారు. ఆ సమయంలో ఆయన అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఆయనపై ప్రభుత్వం కేసు నమోదు

# గుమ్మడిదల నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరణ



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్సైగా లక్ష్మీకాంత్ రెడ్డి పదవీ బాధ్యతలను బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనకు ఆత్మీయంగా స్వాగతం పలికారు. నూతన ఎస్సై మాట్లాడుతూ గుమ్మడిదల పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు కాపాడటం తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## జిన్నారం నూతన ఎస్సైగా పదవి బాధ్యతల స్వీకరణ



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:**
జిన్నారం మండల నూతన ఎస్సైగా హనుమంతు బాధ్యతలు చేపట్టారు. 3 నెలలు సంగారెడ్డి టౌన్, 2 నెలలు జిన్నారం ప్రొబేషనరీ ట్రైనీ ఎస్సైగా పనిచేశారు. ఇప్పుడు పూర్తిస్థాయిలో జిన్నారం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు సంపూర్ణంగా కృషి చేస్తానని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఎస్సైకి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

# యూరియాను బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ మానస

**రాయపోల్ జులై 23 :** యూరియాను బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తే ఫర్టిలైజర్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి నరేష్. ఎస్ఐ మానసలు హెచ్చరించారు. బుధవారం రాయపోల్ మండల పరిధిలోని అనాజీపూర్, రాయపోల్ మండల కేంద్రాల్లో ఫర్టిలైజర్ షాపులను పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు కలిసి తనిఖీ చేశారు. అదే విధంగా ఫర్టిలైజర్ యజమానులు అందరు తప్పక యూరియా స్టాక్ బోర్డు, ధరల పట్టికలను ఏర్పాటు చేయాలన్నారు.ప్రతీ రైతుకు బిల్లు కచ్చితంగా ఇవ్వాలి అని.. ఎంఆర్‌పీ ధరలకు మించి ఎక్కువ అమ్మితే కటిన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. రైతులకు సరిపోయే విధంగా యూరియా అందుబాటులో ఉందని ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. దౌల్తాబాద్ మండలంలో యూరియాను రైతులకు అందించాలని ఫర్టిలైజర్ వ్యాపారులు బ్లాక్ మార్కెట్ విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని దౌల్తాబాద్ మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్. ఎస్ఐ అరుణ్ కుమార్ హెచ్చరించారు.బుధవారం మండల కేంద్రంలో వారు ఫర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతీ ఫర్టిలైజర్ షాప్‌లో యూరియా స్టాక్ వివరాలను అందుబాటులో ఉంచాలని.. ఎమ్మార్పీ ధరలకు యూరియాను రైతులకు అందించాలని. అధిక ధరలకు విక్రయిస్తే యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండలంలో యూరియా కొరతలేదని.. వ్యాపారులు ఎవరైనా యూరియా నిలువ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

# రేవంత్ పాలనలో ఎస్సీ గురుకులాలు అస్తవ్యస్తం

**నీలగిరి, జూలై 23 :** తెలంగాణ రాష్ట్రంలో అప్పటి సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలలు నేటి రేవంత్‌రెడ్డి పాలనలో అస్తవ్యస్థంగా మారాయని స్వేరోస్ రాష్ట్ర కో కన్వీనర్ అనుముల సురేశ్ స్వేరో అన్నారు. బుధవారం స్థానిక రామగిరి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరలు సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సెక్రటరీగా ఉన్న సమయంలో గురుకులాల్లో నాణ్యమైన విద్యాబోధన ఇప్పించడంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. దేశంలో కార్పొరేట్ విద్యా వ్యవస్థకంటే ఉన్నతంగా గురుకులాలను తీర్చిదిద్ది, గురుకుల విద్యార్థులను ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా తయారు చేయడంతో పాటు ఎవరెస్ట్ శిఖరాన్ని సైతం ఎక్కించారన్నారు. విద్యా దేవాలయాలుగా విరాజిల్లిన గురుకులాలు నేటి రేవంత్ పాలనలో అస్తవ్యస్తంగా మారి ఆత్మహత్యలకు అడ్డాలుగా మారాయన్నారు.ఫుడ్ పాయిజనై విద్యార్థులు మంచాల భారీన పడుతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుందని దుయ్యబట్టారు. ఈ సంఘటనలకు కారణమైన ఆధికారులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో విద్యాశాఖ మంత్రిగా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గురుకుల విద్యా వ్యవస్థపై సీఎం రేవంత్ రెడ్డి సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారన్నారు. ఎస్సీ సామజిక వర్గానికి విద్యను దూరం చేయాలనే కుట్రలో భాగంగా అలుగు వర్షిణి రూపంలో గురుకులాలను చిన్నాభిన్నం చేస్తున్నారని విమర్శించారు. గురుకులాలను అధ్వాన్నంగా తయారు చేసిన సెక్రటరీ అలుగు వర్షిణీని వెంటనే తొలగించి, ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గురుకులాల సమస్యలను పరిష్కరించకుంటే స్వేరోస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ నాయకులు బొజ్జ పాండు. వెంకట్. వసంత్. రాఘవేంద్ర, కిరణ్, వినోద్ పాలొన్నారు.

## చాడ సరిత మరణం బాధాకరం : హరీశ్ రావు

**వరంగల్ :** మాజీ జడ్పీటీసీ సరిత ఆకస్మాత్తుగా మన నుంచి దూరం కావడం దురదృష్టకరం. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో సరిత ఎంతో కృషి చేశారు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. హన్మకొండ జిల్లా వేలేరు మండల మాజీ జడ్పీటీసీ చాడ సరిత దశదినకర్మకు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. సరిత కమిట్‌మెంట్ ఉన్న నాయకురాలు అన్నారు.ధర్మసాగర్ నుంచి వేలేరు వరకు డబుల్ రోడ్డు నిర్మాణంలో ఆమె కృషి ఎంతో ఉందని ప్రశంసించారు. దేవాదుల నీళ్లను ఈ ప్రాంతానికి తీసుకురావడంలో కూడా వారి పాత్ర ఉంది. చిన్న వయసులోనే జెడ్పిటిసిగా చాలా మంచి పేరు తెచ్చుకున్నారు. కానీ చాలా చిన్న వయసులోనే తాను మరణించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. అధికార పార్టీ నుండి ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా కేసీఆర్ నాయకత్వంలో పనిచేస్తానని బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారు.వారి మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను. పార్టీ పరంగా అన్ని విధాలుగా సరిత కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, తాటికొండ రాజయ్య, చల్లా ధర్మా రెడ్డి, ఇతర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లాల దొంగల ముఠా అరెస్ట్

**నీలగిరి, జూలై 23 :** గత సంవత్సర కాలంగా రాష్ట్ర వ్యాప్తంగా దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు అంతర్ జిల్లా దొంగల ముఠాను నల్లగొండ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 20 తులాల బంగారు ఆభరణాలు, 1 కేజీ 800 గ్రాముల వెండి ఆభరణాలు, ఒక వెండి చెంబు, పల్లెము (మొత్తం 2.5 కేజీలు), ఒక మోటార్ సైకిల్, రెండు ల్యాప్‌టాప్‌లు, నాలుగు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ కేసు వివరాలు వెల్లడించారు. గత ఏడాది కాలంగా తెలంగాణలోని రాచకొండ, వరంగల్, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో రాత్రిపూట

# దాతల సహకారం తో విద్యార్థులకు భోజనం ప్లేట్స్ అందుచేత ఎన్ శంకర్



**మండల విద్యాధికారి**
**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని బుధవారంరోజున ప్రాథమిక పాఠశాలలు నాగ్సాన్ పల్లి పెద్దాపూర్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.పెద్దాపూర్ ప్రాథమిక పాఠశాలలో గల విద్యార్థులందరికీ భోజనం చేయుట గురించి సి.కుమార్ గౌడ్భ వానీ నర్సరీ,బి.శ్రీనివాస్ మరియు ఇ.నరేష్ లు ప్లేట్స్ ను అందించడం జరిగిందని, ఈ సహకారం అందించిన దాతలకు పాఠశాల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.నాగ్సాన్ పల్లి మరియు పెద్దాపూర్ పాఠశాలలో వనమహోత్సవంలో భాగంగా కొన్ని మొక్కలను నాటడం జరిగిందని, వీటిని సంరక్షించే బాధ్యత ప్రతి విద్యార్థికి చూసుకోవాలని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్.ఎం వినయకుమార్, పాఠశాలల హెచ్.ఎంలు క్రిష్ణయ్య,గోపినాయక్, రాంరెడ్డి,సిఆర్పి రాజేశ్వర్ మరియు టీచర్స్ పాల్గొన్నారు

# కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కార్యాలయంలో పనిచేసిన హరిబాబు అరెస్ట్

- **డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పిస్తానని లక్షణాల్లో వసూలు చేసిన వ్యక్తి అరెస్ట్**





**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు** గతంలో ఎమ్మెల్యే కార్యాలయంలో పనిచేసిన బొమ్మిడిశెట్టి హరిబాబు అనే వ్యక్తి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పిస్తానని చెప్పి లబ్ధిదారుల నుండి లక్షల్లో డబ్బులు వసూలు చేశాడు. కానీ లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాకపోవడంతో హరిబాబును సంబంధిత లబ్ధిదారులు నిలదీశారు. తమ డబ్బు తమకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎంతకీ డబ్బులు ఇవ్వకపోవడంతో అతనిపై జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో గిరి నగర్ కు చెందిన తైలం రమేష్ అనే బాధితుడు ఫిర్యాదు చేశాడు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు బుధవారం నిందితుడిని అరెస్టు చేశారు. ఈ మేరకు జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. గతంలో ఎమ్మెల్యే కార్యాలయంలో పనిచేసిన బొమ్మిడి శెట్టి హరిబాబు 83 మంది డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల వద్ద 84 లక్షల రూపాయలు వసూలు చేసినట్టు జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు వచ్చినట్లు పేర్కొన్నారు. వారి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు బొమ్మిడిశెట్టి హరిబాబును అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ స్కామ్ లో మరో నిందితుడు గడ్డం శ్రీధర్ పై కూడా కేసు నమోదు అయినట్లు బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి పేర్కొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన ఇద్దరు వ్యక్తులకు రెండు రోజులు జైలు శిక్ష

**పేట్ బషీరాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**



అత్వెల్లి మెజిస్ట్రేట్ బుధవారం అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనం నడిపిన ప్రసాద్, నరసింహా అనే ఇద్దరు వ్యక్తులకు రెండు రోజులు జైలు శిక్ష విధించింది. ఈ మేరకు అల్వాల్ ట్రాఫిక్ పోలీసులు వారిని చర్లపల్లి జైలుకు తరలించారు. ఈ సందర్భంగా అల్వాల్ ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ మద్యం సేవించి ఎవరు కూడా వాహనం నడపవద్దని సూచించారు. ఒకవేళ ఎవరైనా మద్యం సేవించి వాహనం నడుపుతూ ట్రాఫిక్ పోలీసులకు పట్టుపడితే వారికి జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు.

# పెన్షన్ కోసం వెళ్లిన వ్యక్తి అదృశ్యం

**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..**



పెన్షన్ కోసం వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం జగద్గిరిగుట్ట ఆల్విన్ కాలనీ, ధరణి నగర్ లో నివాసం ఉండే కట్టా. శ్రీనివాస్ వయస్సు 55, కట్టా పద్మ వయస్సు 40 ఇద్దరు భార్యాభర్తలు. భార్య ఇండ్లలో పనులు చేసుకుంటుండగా భర్త ఇంట్లోనే ఉంటున్నాడు.వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కొడుకు ప్రైవేట్ జాబ్ చేస్తుండగా, పెద్ద కొడుకుకు ఆరోగ్యం బాగుండదు. కాగా భర్త శ్రీనివాస్ కు గత పది సంవత్సరాల క్రితం పక్షవాతం వచ్చింది. అప్పుడు వాళ్ల సొంత ఊరు అయినా నెల్లూరులో వికలాంగుల పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోగా మంజూర అయింది. అప్పటినుండి శ్రీనివాస్ ఒక్కడే పెన్షన్ కోసం నెల్లూరు వెళ్లి వచ్చేవాడు. ఈ క్రమంలో 11.2.2025 రోజు ఉదయం 6 గంటలకు తన పెద్ద కుమారుడికి చెప్పి ఇంటి నుండి పెన్షన్ కోసం అని వెళ్ళాడు. కానీ ఇప్పటివరకు తిరిగి రాలేదు. దీంతో భార్య పద్మ చుట్టుపక్కల తెలిపిన వారి వద్ద, సొంత ఊరిలో కుటుంబ సభ్యులను విచారించిన ఆచూకీ లభించకపోవడంతో జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పద్మ తన భర్త ఇంటి నుండి వెళ్లిన సమయంలో తన పెద్ద కొడుకుఆరోగ్యం బాగోలేదని ఆ సమయంలో తన కుమారుడిని హాస్పిటల్లో చేర్పించామని పేర్కొంది. అందువల్లనే ఫిర్యాదు చేయడం ఆలస్యమైందని తెలిపింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న జగద్గిరిగుట్ట పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు

# ఓటర్ల జాబితా వివాదం లోక్‌సభలో నినాదాలు, నిరసనలు



**న్యూ ఢిల్లీ :** భారత పార్లమెంటు వర్షాకాల సమావేశాలు మూడో రోజు గందరగోళంతో ప్రారంభమయ్యాయి. బీహార్‌లో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ సవరణ అంశంపై చర్చ జరపాలని ప్రతిపక్ష ఎంపీలు గట్టిగా డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో లోక్‌సభ, రాజ్యసభలో నినాదాలు, ఆందోళనలతో సభా కార్యకలాపాలు స్తంభించాయి.లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ప్రతిపక్ష ఎంపీలను సభ మర్యాదను పాటించాలని కోరినప్పటికీ నినాదాలు ఆగకపోవడంతో లోక్‌సభ కార్యకలాపాలను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. స్పీకర్ మాట్లాడుతూ ఈ సభ చర్చ, సంభాషణ కోసం ఉద్దేశించబడింది. నినాదాల కోసం కాదన్నారు. సభా గౌరవాన్ని కాపాడాలని కోరారు.లోక్‌మాన్య తిలక్‌కు నివాళులఈ గందరగోళం మధ్య, స్వాతంత్ర సమర యోధుడు లోక్‌మాన్య బాల గంగాధర్ తిలక్ జయంతి సందర్భంగా పార్లమెంటు ప్రాంగణంలో ఆయనకు నివాళులు అర్పించారు. స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ సభ్యుడు మల్లికార్జున్ ఖర్గే, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్, కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తి వారీ తదితరులు తిలక్‌కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం సభలో జరిగిన గందరగోళానికి కొంత విరామం ఇచ్చింది.రాజ్యసభలో వాయిదా తీర్మానాలుబీహార్ ఓటర్ల జాబితా సమస్యను చర్చించేందుకు రాజ్యసభలో కొందరు ఎంపీలు వాయిదా తీర్మానాలు సమర్పించారు. సీపీఐ ఎంపీ సందోష్ కుమార్ నిబంధన 267 కింద ఈ అంశంపై చర్చ జరపాలని నోటీసు ఇచ్చారు. అదే విధంగా, రాజ్యసభ ఎంపీలు అఖిలేష్ ప్రసాద్ సింగ్, సయ్యద్ నసీర్ హుస్సేన్, రనాని అశోక్‌రావు పాటిల్, రంజిత్ రంజన్ కూడా ఈ అంశంపై చర్చకు వాయిదా తీర్మానం ప్రవేశపెట్టారు. లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ కూడా ఇదే అంశంపై వాయిదా తీర్మానం సమర్పించారు.కూటమిపై బీజేపీ విమర్శలుఈ గందరగోళం నేపథ్యంలో బీజేపీ ఎంపీ జగన్నాథ్ సర్కార్, ఇండియా కూటమి ఎంపీలపై తీవ్ర విమర్శలు చేశారు. కూటమిలోని ఎంపీలు సభలో గందరగోళం సృష్టిస్తున్నారని, దీనివల్ల ప్రజల డబ్బు వృధా అవుతోందన్నారు. చర్చ జరగడం లేదని, దీనికి వారే బాధ్యులని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వాతావరణాన్ని మరింత ఉద్రిక్తం చేశాయి.ప్రధాని మోదీ యూకే పర్యటనఇదే సమయంలో, ప్రధాని నరేంద్ర మోదీ వర్షాకాల సమావేశాల మధ్య ఉదయం 5 గంటలకు యూకేకి బయలుదేరారు. ఈ పర్యటనను ప్రతిపక్షాలు సభలో సమస్యగా లేవనెత్తే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. మోదీ పర్యటన, బీహార్ ఓటర్ల జాబితా చర్చతో పాటు, పార్లమెంటు సమావేశాలు మరింత ఆసక్తికరంగా మారాయి.

# 'కంచ' భూముల వ్యవహారంపై విచారణ ఆగస్టు 13కి వాయిదా



**న్యూ ఢిల్లీ :** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై విచారణను సుప్రీంకోర్టు ఆగస్టు 13వ తేదీకి వాయిదా వేసింది. భూముల వ్యవహారంపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం బుధవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ చర్యలపై ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. అయితే, ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌పై సమాధానం ఇచ్చేందుకు అమికస్ క్యూరీ సమయం కోరారు. దాంతో కేసు విచారణ ఆగస్టు 13వ తేదీకి ధర్మాసనం వాయిదా వేసింది.ఈ మేరకు విచారణను ఆగస్టు 13వ తేదీకి వాయిదా వేసింది.సుప్రీంకోర్టు ఆదేశాలతో చర్యలు తీసుకున్నట్లుగా ప్రభుత్వం అఫిడవిట్‌లో పేర్కొంది. కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు సుమోటోగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. గతంలో విచారణ సందర్భంగా ప్రస్తుతం స్టేటస్ రిపోర్టు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. విచారణ సందర్భంగా సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ మాట్లాడుతూ మొత్తానికి ఫారెస్ట్‌ను సంరక్షించారు కదా? అంటూ ప్రశ్నించారు. అడవులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనకుందన్నారు. స్థిరమైన అభివృద్ధి ముఖ్యమే అయినప్పటికీ.. బుల్డోజర్లతో అడవులను రాత్రికి రాత్రే నాశనం చేయవచ్చని అర్థం కాదని సీజేఐ అన్నారు.

# నువ్వొక బచ్చాగాడివి, నీకేం తెలుసు

## అసెంబ్లీలో తేజస్విపై మండిపడ్డ బీహార్ సీఎం



**న్యూ ఢిల్లీ :** బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌ఆర్జేడీ అగ్రనేత ప్రధాన ప్రతిపక్ష నాయకుడు తేజస్వియాదవ్ మధ్య అసెంబ్లీ లో తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. బీహార్ ఓటర్ల జాబితాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు వ్యతిరేకంగా తేజస్వియాదవ్ తన గళం వినిపించారు. కానీ ఎస్ఐఆర్‌ను సమర్థిస్తూ సీఎం నితీశ్ వాగ్వా దానికి దిగారు. ఓ సందర్భంలో నితీశ్ కుమార్ ఆగ్రహ ంతో ఊగి పోతూ.. 'నువ్వొక బచ్చాగాడివి, నీకేం తెలుసు.' అని తేజస్విపై మండిపడ్డారు.ముందుగా తేజస్వి యాదవ్ మాట్లా డుతూ.. 'నేను కేవలం ఒక నాలుగు విషయాలు అడుగుతా. ఓటర్ లిస్టును గత ఫిబ్రవరిలో ఒకసారి ప్రచురించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత రివిజన్ జరగాల్సింది. కానీ అందుకు బదులుగా అసెంబ్లీ ఎన్నికలవేళ ఇప్పుడు రివిజన్ చేస్తున్నారు. ఓటర్ జాబితాలో పేరు నమోదు కోసం 11 రకాల డాక్యుమెంట్‌లు అడుగుతున్నారు. పేదలు, నిరక్షరాష్యులకు ఆ 11 రకాల డాక్యుమెంట్లను కేవలం 25 రోజుల్లో సిద్ధం చేసుకోవడం సాధ్యమా..? ఇది పేదలకు, నిరక్షరాష్యులకు, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఆర్థికభారంగా మారింది. ఎన్నికల సంఘం తీరుతో పేదలు ఎన్నికలకు దూరమయ్యే ప్రమాదం ఉంది. మీ హయాంలో మహిళలకు ఏమైనా మేలు జరిగిందా..? మేం మహిళల కోసం ఎంతో చేశాం. ముస్లింల కోసం ఆర్జేడీ చేసిందేమీ లేదు. మేం ముస్లింల క్షేమం కోసం పనిచేస్తున్నాం. నువ్వు కేవలం ఒక బచ్చాగాడివి, నీకేం తెలుసు..? ఆర్జేడీ హయాంలో సాయంత్రం అయితే పట్నాలో ప్రజలు ఇళ్ల నుంచి బయటికి రావడానికి భయపడేవారు. మేం చేసిన అభివృద్ధి పనులతో ఈ ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్తాం.' అని నితీశ్ కుమార్ వ్యాఖ్యా నించారు.కాగా బీహార్‌లో ఈసీ ఇంటెన్సివ్ రివి జన్ పై పార్లమెంట్‌లో కూడా గత మూడు రోజులుగా రభసజరుగుతోంది.

# భారీ వర్షాలతో హిమాచల్ ప్రదేశ్‌లో అల్లకల్లోలం



**హిమాచల్ ప్రదేశ్:** హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. రుతుపవనాల కారణంగా భారీగా వర్షపాతం నమోదైంది. సిమ్లాలో భారీ వర్షపాతం కారణంగా జలవిద్యుత్ ప్రాజెక్టులలో బురద పేరుకుపోయి విద్యుత్ ఉత్పత్తి భారీగా తగ్గింది. అదే సమయంలో భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడటం వల్ల చాలా ప్రాంతాల్లో రోడ్లపై రద్దీ నెలకొంది. రవాణా, విద్యుత్, తాగునీటి సరఫరా విషయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొండచరియలు విరిగిపడటంతో సుమారు 383 రోడ్లను అధికారులు మూసేశారు. ఒక్క మండీ జిల్లాలోనే 251 రోడ్లను దిగ్బంధనం చేశారు.భీకర వర్షాల కారణంగా ఈ సీజన్‌లో ఇప్పటివరకు రాష్ట్రంలో సుమారు 135 మంది మరణించారు. 224 మంది గాయపడగా.. 34 మంది గల్లంతయ్యారు. మండీ జిల్లాలో అత్యధికంగా 23 మంది మరణించగా, కాంగ్రాలో 21 మంది మరణించారు. చంబా, కులులో 15 మంది, సిమ్లాలో 11 మంది మరణించారు. ఇప్పటివరకు 397 ఇళ్ళు, 277 దుకాణాలు, 1037 గోశాలలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. 797 ఇళ్ళు పాక్షికంగా దెబ్బతిన్నాయి. మండీలో అత్యధికంగా 936 ఇళ్ళు దెబ్బతిన్నాయి. దాదాపు రూ.1247 కోట్ల ఆస్తి నష్టం సంభవించినట్లు ప్రభుత్వం అంచనా వేస్తోంది. జులై 27 నుంచి 29 వరకూ మళ్లీ భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# ట్రంప్ ఆరోపణలపై ఒబామా సీరియస్

## ఎప్‌స్టీన్ కేసు గురించి ప్రశ్న



**అమెరికా :** మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా పై తీవ్ర ఆరోపణలు చేసి ఆయన జైలుకు వెళ్లడం ఖాయం అని ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా ద్వారా పేర్కొన్న విషయం తెలిసిందే. ఓవల్ ఆఫీస్‌లో ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అధికారులు ఒబామాను విచారిస్తున్నట్టు ఏఐ సహాయంతో రూపొందించిన వీడియోను కూడా ట్రంప్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. ట్రంప్ వైఖరిపై బరాక్ ఒబామా స్పందించారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే ట్రంప్ ఇలా చేస్తున్నారని విమర్శించారు.ట్రంప్ ఆరోపణలపై స్పందిస్తూ.. ఒబామా ప్రతినిధి పాట్రిక్ రోడెన్‌బుష్ ఓ ప్రకటన విడుదల చేశారు. జెఫ్రీ ఎప్‌స్టీన్ కేసుకు సంబంధించిన ఫైళ్లను విడుదల చేయడంలో వైఫల్యంపై పెరుగుతున్న నిరసన నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఒబామాపై ట్రంప్ విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఒబామాపై చేసిన ఈ విమర్శలు అర్థంలేనివని కొట్టిపడేశారు. ఆ ఆరోపణలు చాలా హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. ముందు ఎప్‌స్టీన్ స్కామ్‌కు సంబంధించి పూర్తి సమాచారాన్ని బయటపెట్టాలని డిమాండ్ చేశారు. కాగా, గత వారం యూఎస్ నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తుల్సీ గబ్బార్డ్ చేసిన ఆరోపణలు సంచల నంగా మారిన సంగతి తెలిసిందే.2016 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ గెలిచిన తర్వాత బారక్ ఒబామా నేతృత్వంలోని కొందరు వ్యక్తులు కుట్రకు తెరలేపారని తుల్సీ గబ్బార్డ్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రష్యా జోక్యం చేసుకుందని తప్పుడు ప్రచారం చేశారని విమర్శించారు. ట్రంప్ పాలనను నియంత్రిం చేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ఇందుకు సంబంధించి తన దగ్గర బలమైన సాక్ష్యా లున్నాయని, ఆ సమయంలో ఒబామా హయ ాంలో పని చేసిన వారందరినీ విచారించాలని తుల్సీ డిమాండ్ చేశారు.

# ఎనిమిది నెల్లో పదవి నుంచి తొలగిస్తామని ట్రంప్ వ్యాఖ్యలు



**అమెరికా :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికా ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్‌పై మరోసారి విమర్శలు గుప్పించారు. పావెల్ ఓ మూరు?డని కామెంట్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వడ్డీ రేట్లను చాలా ఎక్కువగా కొనసాగించారని.. ఆయనను ఎనిమిది నెలల్లో పదవి నుంచి తప్పించనున్నట్లు పేర్కొన్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు చాలా బలంగా ఉందన్నారు. అన్నిరంగాల్లో దూసుకెళ్తూ రికార్డులు సృష్టిస్తున్నట్లు వ్యాఖ్యానించారు. ఈ వ్యక్తి (పావెల్) కారణంగా జనం ఇండ్లు కొనలేకపోతున్నారని.. వడ్డీ రేట్లను చాలా ఎక్కువగా ఉండేలా చేస్తున్నాడని.. బహుశా రాజకీయ కారణాలతోనే అలా చేస్తుండవచ్చని ఆరోపించారు. వాస్తవానికి ట్రంప్ 3శాతం పాయింట్లు తక్కువగా ఉండాలని కోరుకుంటున్నారు. గతంలోనూ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్‌గా ఉన్న పావెల్‌ను తొలగిస్తామని పేర్కొన్నారు. అయితే, తాను పూర్తికాలం ఈ పదవిలో ఉంటానని.. అప్పటి వరకు వీడేది లేదని పావెల్ స్పష్టం చేశారు. ట్రంప్ ఆయనను ఎందుకు తొలగించాలనుకుంటున్నారో మాత్రం స్పష్టత ఇవ్వలేదు. కానీ, చాలాకాలంగా వడ్డీ రేట్లను తగ్గించడం లేదని ఆరోపిస్తూ వస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఫెడ్ చైర్మన్ వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించారు. ట్రంప్ ఆర్థిక విధానాలకు సంబంధించిన ప్రభావం, ద్రవ్యోల్బణం, ఆర్థిక వృద్ధిపై సుంకాల ప్రభావం స్పష్టంగా కనిపించే వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోకూడదని నిర్ణయించినట్లు పలు నివేదికలు తెలిపాయి. రాజకీయ నేతల ఇష్టానుసారంగా వడ్డీ రేట్లను మార్చే కేంద్ర బ్యాంకుల కారణంగా దేశాల్లో ద్రవ్యోల్బణం పెరుగుదల, ఇతర ఆర్థిక సమస్యలుంటాయని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. నివేదికల ప్రకారం.. వడ్డీ రేట్ల విషయంలో జెరోమ్ పావెల్ నిర్ణయాలతో డొనాల్డ్ ట్రంప్ సంతోషంగా లేరని, దాంతో ఆయనను తొలగించాలని భావిస్తున్నారు. అయితే, ఫెడ్ చైర్మన్‌ను నేరుగా తొలగించే హక్కు అధ్యక్షుడికి లేదని న్యాయ నిపుణులు చెబుతున్నారు. ఈ విషయంపై వాల్ స్ట్రీట్‌లో కూడా ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ వివాదంపై ఫెడరల్ రిజర్వ్‌ను స్పందన కోరింది. ఈ విషయంలో చెప్పేందుకు ఏమీ లేదని తెలిపింది.

# ఐరాసలో ఇండస్ ఒప్పందంపై భారత్-పాక్ మధ్య తీవ్ర వాదనలు





**న్యూ ఢిల్లీ :** ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత్ తీరు గురించి చెప్పి రచ్చ చేయాలని చూసిన పాకిస్తాన్?కు మళ్లీ భారత్ నుంచి గట్టి కౌంటర్ ఎదురైంది. లో భారత్, పాకిస్తాన్ మధ్య మరోసారి హాట్ హాట్ చర్చ కొనసాగిన క్రమంలో.. కాశ్మీర్, ఇండస్ నీటి ఒప్పందం అంశాలపై ఇరు దేశాల ప్రతినిధుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది.పాకిస్తాన్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ డార్, కాశ్మీర్‌ను అంతర్జాతీయంగా గుర్తించబడిన వివా దాస్పద ప్రాంతంగా పేర్కొన్నారు. దీంతోపాటు భారత్ ఇటీవల ఇండస్ నీటి ఒప్పందంపై తీసుకున్న చర్యలను అన్యాయమైనవని విమర్శించారు. ఆ క్రమంలో కాశ్మీర్ సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.పాకిస్తాన్ వాదనలను..భారత్ ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది. భారత్ తరఫున ఐక్యరాజ్య సమితిలో శాశ్వత ప్రతినిధి అంబాసిడర్ పి. హరీష్, పాకిస్తాన్ వాదనలను బలంగా తిప్పికొట్టారు. భారత్ ఒక పరిపక్వ ప్రజాస్వామ్య దేశం, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ, సమ్మిళిత సమాజం కలిగి ఉందని ఆయన వివరించారు. మరోవైపు పాకిస్తాన్ మాత్రం మతోన్మాదం, ఉగ్రవాదంలో కూరుకుపోయి, అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి పదేపదే అప్పులు తీసుకునే దేశంగా ఉందని ఆయన విమర్శించారు ఉగ్రవాదంపై భారత్ గట్టి వైఖరిఐక్యరాజ్య సమితి భద్రతా మండలి శాంతి, భద్రత అంశాలను చర్చిస్తున్న సమయంలో, ఉగ్రవాదంపై ఎటువంటి సహనం అవసరం లేదనే సూత్రాన్ని అందరూ పాటించాలని హరీష్ పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే పద్ధతుల్లో పాల్గొని, అంతర్జాతీయ సమాజం ఆమోదించని చర్యలకు చేపడుతూ, శాంతి గురించి పాకిస్తాన్ ఉప దేశాలు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఎప్పటినుంచో ప్రోత్సహించిన చరిత్రను ఆయన మరోసారి ప్రస్తావించారు.కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగకాశ్మీర్ అనేది భారత్‌లో అంతర్భాగమని, దాని సార్వభౌమత్వాన్ని ప్రశ్నించే ఏ ప్రయత్నమైనా ఆమోదయోగ్యం కాదని భారత్ స్పష్టం చేసింది. ఇండస్ నీటి ఒప్పందం విషయంలో కూడా, ఇది రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక ఒప్పందమన్నారు. వైపు నుంచి ఒప్పంద సరి చేసుకోకుండా దీనిని అంతర్జాతీయ వేదికపైకి తీసుకురావడం సరికాదని భారత్ తేల్చి చెప్పింది.పాకిస్తాన్ ప్రయత్నాలు విఫల పాకిస్తాన్ గతంలో కూడా కాశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయ వేదికలపై లేవనెత్తడానికి ప్రయత్నించింది. అయితే, ఈ ప్రయత్నాలు ఎక్కువగా విఫలమయ్యాయి. చాలా దేశాలు కాశ్మీర్ సమస్యను భారత్-పాకిస్తాన్ మధ్య ద్వైపాక్షిక అంశంగా గుర్తిస్తున్నాయి. అంతర్జాతీయ సమాజంలో ఈ విషయంలో పాకిస్తాన్?కు పెద్దగా సపోర్ట్ లభించడం లేదు.

# శక్తిమంతమైన పాస్‌పోర్టుల జాబితాలో మెరుగుపడిన భారత్ ర్యాంక్ 59 దేశాలకు వీసా ఫ్రీ ఎంట్రీ





**న్యూ ఢిల్లీ :** ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన పాస్‌పోర్టుల జాబితాలో భారత్ స్థానం గతేడాదితో పోలిస్తే కాస్త మెరుగుపడింది. గత ఏడాది 80వ స్థానంలో ఉండగా.. ఈసారి మూడు స్థానాలు మెరుగుపడి 77వ స్థానానికి చేరింది. అయితే, వీసా రహితంగా ప్రయాణించగల దేశాల సంఖ్య మాత్రం 62 నుంచి 59కి తగ్గింది. మలేసియా, ఇండోనేసియా, మాల్దీవులు, థాయ్‌లాండ్ వంటి దేశాలు వీసా లేకుండా ప్రవేశాన్ని అనుమతిస్తుండగా, శ్రీలంక, మకావు, మయన్మార్ వంటి కొన్ని దేశాలు భారతీ యులకు వీసా ఆన్ అరైవల్ సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి.వీసా రహితంగా ట్రావెల్ చేయగలిగిన గమ్యస్థానాల ఆధారంగా హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ 2025 ఈ ర్యాంకింగ్స్‌ను ఇచ్చింది. మొత్తం 199 దేశాల్లో అత్యంత శక్తిమంతమైన పాస్‌పోర్ట్‌ల జాబితాను ప్రకటించింది. ఈ జాబితాలో సింగపూర్ పాస్‌పోర్టు అగ్రస్థానంలో నిలిచింది. గతేడాది ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, సింగపూర్, స్పెయిన్ సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచిన విషయం తెలిసిందే. అయితే, ఈ సారి సింగపూర్ మాత్రమే టాప్ ర్యాంక్ సాధించింది. ఈ దేశ పాస్‌పోర్టుతో 193 దేశాలకు వీసా అవసరం లేకుండానే ప్రయాణించొచ్చు.ఇక ఈ జాబితాలో జపాన్, దక్షిణ కొరియా దేశాలు రెండోస్థానంలో నిలి చాయి. ఈ దేశాల పాస్‌పోర్టులతో 190 దేశాలను చుట్టి రావొచ్చు. డెన్మార్క్, ఫిన్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, ఐర్లాండ్, ఇటలీ, స్పెయిన్‌లు మూడో స్థానంలో ఉన్నాయి. ఈ దేశాల పాస్ పోర్టులతో 189 దేశాల్లో వీసా లేకుండానే ప్రయాణాలు సాగించొచ్చు. ఆస్ట్రియా, బెల్జియం, లక్సెంబర్గ్, నెదర్లాండ్స్, నార్వే, పోర్చుగల్, స్వీడన్ సంయుక్తంగా 4వ స్థానంలో నిలిచాయి. న్యూజిలాండ్, గ్రీస్, స్విట్జర్లాండ్ 5వ స్థానంలో ఉన్నాయి. ఈ జాబితాలో అఫ్గానిస్థాన్ చిట్ట చివరి స్థానంలో నిలిచింది. ఆదేశ పాస్‌పోర్టుతో కేవలం 25 దేశాలకు మాత్రమే వీసా ఫ్రీ ఎంట్రీ ఉంటుంది.

# నేతల ఆర్థిక అవినీతికి చెక్ పెట్టేదెలా




తెలుగు రాష్ట్రాల్లో అప్పులు చేసిన నేతలను తిడుతూ పోతున్న ప్రస్తుత సిఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు లు కూడా అప్పులనే ఆశ్రయిస్తున్నారు. అప్పులతోనే పాలన సాగిస్తున్నారు. ఆర్థిక నియంత్రణ లేకుండా పోతోంది. దుబారా ఖార్చులు విపరీతంగా ఉన్నాయి. వారి రక్షణకు విపరీతంగా ఖర్చు చేస్తున్నారు. దీనికి తోడు జీత భత్యాలు కూడా విపరీతమే. ఎమ్మెల్యేలు, మంత్రులు ఇతరలు జీతభత్యాలు కూడా లెక్కకు మిక్కిలి ఖర్చు చేస్తున్నారు. వీటిని తగ్గించే ప్రయత్నాలు లేవు. ఇక ఓట్ల కోసం ఉచిత పథకాలను కొనసాగిస్తున్నారు. ఇవన్నీ ఆలోచిన చేసి, ఖర్చులు తగ్గించుకోవాలన్న ప్రయత్నం జరగడం లేదు. ఇద్దరు సిఎంల ధోరణి ఇలాగే ఉంది. గతంలో పనిచేసిన కెసిఆర్, జగన్‌లు కూడా ఇంతకు మించి అన్నట్లు ప్రజాధనాన్ని దుబరా చేశారు. వేలకోట్లు వెనకేసుకున్నారు. నష్టపోతే పోయేది ప్రజలే అన్న ధోరణిలో పాలన సాగించారు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు విపక్షంలో ఉన్న బిఆర్‌ఎస్, వైకాపాల తీరు ఒక్కటిగానే ఉంది. ప్రభుత్వంలో ఉండగా అలానే ఉండేది. ఇద్దరి మనస్థత్వాలు ఒక్కటే అన్నది మెల్లగా ఇప్పుడు జనాలకు అర్థం అవుతోంది. అధికారంలో ఉండగా అడ్డూ అదుపు లేకుండా వ్యవహరించారు. నియంతృత్వ పోకడలతో ప్రజాధనాన్ని మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు పెట్టారు. నియంతల్లా పాలించారు. చరిత్రలో నియంతలను చూడకున్నా.. ఎలా ఉంటారో ఈ ఇద్దరినీ చూసిన వారికి అర్థం అయివుంటుంది. తెలంగాణ సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకుని నయా నియంతలా వ్యవహరించిన కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, వ్యవస్థలను భ్రష్టు పట్టించి.. ఇప్పుడు ఎదురుదాడి విమర్శలతో తప్పులను కప్పి పుచ్చుకునేందు తంటాలు పడుతున్నారు. అందుకే అధికార రుచి మరిగిన ఈ ఇద్దరూ ..మరోమారు అధికారంలో ఉండేలా పథకాల రచన చేసి రాష్ట్రాలను దోచేశారు. ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసి రాష్ట్రాలను దివాళా తీయించారు. పథకాల పేరుతో నగదును దోచి పెట్టారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాల రూపకల్పనతో నగదు బదిలీలు చేశారు. అభివృద్ధి పేరుతో అప్పులు చేసి సంపద సృష్టించామని గొప్పలు చెప్పారు. ప్యాలెస్‌లు కట్టుకున్నారు. సిఎం క్యాంప్ కార్యాలయం, సచివాలయం పేరుతో కెసిఆర్ దుబారాకు తెరలేపారు. కాళేశ్వరంతో రాష్ట్రాన్ని దివాళా తీయించారు. ఇక జగన్ విశాఖలో రాజప్రాసాదాలు నిర్మించు కున్నారు. ఎల్లప్పుడూ తమదే అధికారం అని విర్రవీగారు. పేదవాడికి ఓ చిన్న ఇల్లుకు నానా తంటాలు పడ్డా, తమకు మాత్రం రాజప్రసాదాలు కావాలని భావించారు. ఇంతగా డబ్బును వినియోగించి, ప్రజల చెమటను విలాసాలకు ఉపయోగించేశారు. కరిమింగిన వెలగపండులా ఇప్పుడు పరిస్థితి అంతా డొల్లగా మారింది. ఇద్దరూ అధికారం కోల్పోయాక కానీ అసలు విషయం ప్రజలకు కూడా తెలియలేదు. ఎంతగా అంటే రాష్ట్రం కోలుకోలని విధంగా అప్పులు చేశారు. ఈ అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టిన రేవంత్, చంద్రబాబులు ఉచిత పథకాలను కొనసాగిస్తూనే ఉన్నారు. వ్యక్తిగత దుబారాను తగ్గించు కోవడం లేదు. హెలికష్టర్లు, ప్రత్యేక విమానాల్లో ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. ఇక అప్పులు చేసి రాష్ట్రాలను దివాళా తీసిన బిఆర్‌ఎస్, వైకాపా నేతలు..మొగుడిని కొట్టి మొగసాలకు ఎక్కిందన్న సామెతలా..చేసిన తప్పులన్నీ చేసి, ఇప్పుడేమో నానాయాగీ చేస్తున్నారు. ఎపిలో అక్రమాలు, అహింస రాజ్యమేలు తున్నాయని జగన్ గగ్గోలు పెడుతున్నారు. పోలీస్ అధికారులపై జులుం ప్రదర్శించడం కూడా జరిగి పోయాయి. పరామర్శల పేరుతో నానా హంగామా సృష్టించారు.తనకు విపక్ష హోదా ఇవ్వడానికి భయపడుతున్నారని కూడా విమర్వలు చేస్తున్నారు. అధికారంలో ఉన్నా, లేకున్నా హుందాతనం ప్రదర్శించడంలో కెసిఆర్ ఆయన పరివారం, ఇటు జగన్ ఆయన పరివారం విఫలం అయ్యారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అధికార మార్పిడి జరిగిన తర్వాత అప్పట్లో పరిస్థితులు ఎలా ఉండేవో ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రజలకు అర్థం అవుతోంది. ఐఎఎస్, ఐపీఎస్ అధికారులు ఇంతగా ఎందుకు దిగజారిపోయారా అని అనుమానం కలుగుతోంది. ఎపిలో జగన్ అధికారంలో ఉండగా ఒక రకమైన భయానక వాతావరణం ఉండింది. బయటకు విమర్శలు చేస్తే....యూ ట్యూబర్లపైనా కేసులు పెట్టి వేధించిన ఘటనలు చూశాం. ప్రజలంతా భయం గుప్పిట్లో బతికారు. జగన్‌తో పాటు ఆయన కోటరీలో ఉన్న వారి వల్ల అధికార యంత్రాంగం చేష్టలుడిగి చూసింది. తెలంగాణలో కూడా అధికార వ్యవస్థ భ్రష్టుపట్టి పోయింది. ఫోన్ ట్యాపింగ్‌తో ప్రత్యర్థుల ఫోన్లను ట్యాప్ చేశారు. అధికార దుర్వినియోగం విపరీతంగా సాగింది. ప్రగతి భవన్ పేరిట ప్యాలెస్‌ను పోలిన భవనాన్ని నిర్మింపజేసి అందులో నుంచి కాలు బయటపెట్టకుండా కనుసైగలతో రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. అయినా ఆయనతో పాటు కొడుకు, అల్లుడి తీరులో మార్పు కనిపించడం లేదు. పాశ్చాత్తాపం కానరావడం లేదు. బటన్లను నొక్కడం వల్ల మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ నమ్మి అడ్డగోలు పనులు చేశారు. అందుకే జగన్‌ను జనం కసిగా ఓడించినా.. కారణాలు తెలుసుకోలేక పోతున్నారు. ఆత్మవిమర్శల చేసుకోవడం లేదు. రోడ్డెక్కి నానా హంగామా చేయాలని చూస్తున్నారు. అందుకే ప్రజలతో పాటు, అణచివేతకు గురైన నేతలు తమకు ఎదురైన అనుభవాలను గుర్తుచేసుకుంటూ పగ తీర్చుకోవాలని రగిలిపోతున్నారు. సొంత చెల్లెళ్లు వైఎస్ షర్మిల, డాక్టర్ సునీతలు చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పడం లేదు. చేసిన తప్పులను పక్కన పెట్టిన బిఆర్‌ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావు, కవితలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తూర్పార పట్టే పనిలో పడ్డారు. గత ఐదేళ్ల పాలనా అనుభవాలను దృష్టిలో పెట్టుకొని కెసిఆర్, జగన్‌లు తమ విధానాలు మార్చుకోవాలి. పాశ్చాత్తాపం ప్రకటించాలి. పాలకుల అవినీతిపై ఖచ్చితంగా విచారణ జరగాలి. శిక్షలు పడాలి. అందుకు ఇప్పుడున్న వ్యవస్థలో సాధ్యం కాదు. లోక్‌పాల్ వంటి వ్యవస్థను ఏర్పాటు చేస్తేనే పాలకుల అవినీతిని అరికట్టగలం. అక్కడే సమగ్ర విచారణ జరగగలదు. ఈ విషయంలో ప్రజలంతా లోక్‌పాల్ కోసం ఉద్యమించాలి. రాజకీయ అవినీతిపై ప్రజలే యుద్ధం చేయాలి.

# ఉపరాష్ట్రపతి రాజీనామాపై తొలగని ఉత్కంఠ

- ఆ రోజు రాత్రి ధన్‌ఖడ్ రాష్ట్రపతిని కలిశారా..
- జాతీయ మీడియాలో ఆశ్చర కథనాలు
- తదుపరి ఉప రాష్ట్రపతి ఎన్నికపై ఇసి దృష్టి



**న్యూఢిల్లీ,జూలై23:** ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాపై అనుమాలను వ్యక్తం అవుతూనే ఉన్నాయి. ఆయన రాజీనామా వెనక లోతైన కారణం ఉంటుందని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. అధికార బిజెపి మాత్రం ఎలాంటి వ్‌ఆయఖ్యలు చేయడం లేదు. అలాగే ధన్‌ఖడ్ కూడా తన రాజీనామాపై ఎలాంటి ప్రకటనా చేయలేదు. మొత్తానికి ఈ సస్పెన్స్ ఇప్పట్లో తెరపడేలా లేదు. ఇదిలావుంటే అనూహ్యంగా ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసిన జగ్‌దీప్ ధన్‌ఖడ్ తన రాజీనామాకు ముందు ఎలాంటి ముందస్తు షెడ్యూల్ లేకుండా రాష్ట్రపతి కార్యాలయానికి వెళ్లినట్లు సమాచారం. సోమవారం రాత్రి ఆయన రాష్ట్రపతి భవన్‌ను సందర్శించినట్లు తెలుస్తోంది.సోమవారం రాత్రి 9 గంటలకు ధన్‌ఖడ్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ– అయ్యారని.. తన రాజీనామా లేఖను అందించారని సమాచారం. అరగంట తర్వాత తన రాజీనామా లేఖను 'ఎక్స్'లో ఆయన పోస్టు చేశారు. అయితే.. ఎలాంటి ముందస్తు షెడ్యూల్ లేకుండా ఆయన రాష్ట్రపతి భవన్‌ను సందర్శించడం పలువురిని ఆశ్చర్యపరిచింది.ఎలాంటి ముందస్తు షెడ్యూల్ లేకుండా రాష్ట్రపతి కార్యాలయానికి ధన్‌ఖడ్ రావడంపై రాష్ట్రపతి కార్యాలయ సిబ్బంది మొదట గందర గోళానికి గురైనట్లు– పలు మీడియాల్లో వార్తలు వస్తున్నాయి. రాష్ట్రపతి భవన్‌ను సందర్శించే వారి షెడ్యూల్ చాలా రోజుల ముందుగానే సిద్ధమవుతుంది. అయితే.. ఒక సీనియర్ రాజ్యంగ నేత ఎలాంటి అపాయింట్‌మెంట్ లేకుండా రాష్ట్రపతి భవన్‌లో కనిపించడం ఇటీవల ఇదే తొలిసారి కావొచ్చని పలువురు పేర్కొంటు–న్నారు. ఇక ధన్‌ఖడ్ రాకతో వెంటనే అప్రమత్తమైన రాష్ట్రపతి భవన్ సిబ్బంది..చివరి నిమిషంలో వీరి భేటీకి అన్ని ఏర్పాట్లు– చేసినట్లు– సమాచారం. ఇక ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ చేసిన రాజీనామాను మంగళవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదించిన విషయం తెలిసిందే. అనంతరం హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సంతకంతో కేంద్ర హోంశాఖ గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ధన్‌ఖడ్ రాజీనామాతో కొత్త ఉప రాష్ట్రపతి వచ్చేవరకు ఇక రాజ్యసభను డిప్యూటీ–ఛైర్మన్ హరివంశ్ నడపనున్నారు. ఈ క్రమంలో ఉప రాష్ట్రపతి ఎన్నిక పక్రియ ప్రారంభమైంది. ఎన్నిక నిర్వహించ డానికి ఈసీ సిద్ధమవుతోంది.



ఇందులోభాగంగా లోక్‌సభ, రాజ్యసభలోని ఎలక్టోరల్ కాలేజీ ఎంపీలను సంప్రదిస్తోంది. రిటర్నింగ్ ఆఫీసర్ల పేర్లను ఖరారు చేసేందుకు చర్యలు చేపట్టింది.ఉప రాష్ట్రపతి పదవికి జగ్‌దీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేయడంతో.. తదుపరి ఆ పదవిని చేపట్టబోయే వారు ఎవరనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు కొత్త ఉప రాష్ట్రపతి ఎన్నిక పక్రియ త్వరలోనే ప్రారంభం కానున్నట్లు– తెలుస్తోంది. ఎన్నికల పక్రియను కేంద్ర ఎన్నికల సంఘం మరో 24 గంటల్లోపే ప్రారంభించే అవకాశం ఉన్నట్లు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. కొత్త ఉప రాష్ట్రపతి ఎన్నిక పక్రియ నెల రోజుల్లో పూర్తవుతుందని పార్లమెంట్ వర్గాలు చెబుతున్నాయి. అయితే.. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. ఖాళీగా ఉన్న ఉప రాష్ట్రపతి పదవిని సాధ్యమైనంత త్వరలో భర్తీ చేస్తామని అధికార వర్గాలు వెల్లడించాయి. అయితే.. రాజ్యాంగ నిబంధనల్లో నిర్దిష్ట కాలపరిమితి గురించి ప్రస్తావన లేదు. ఇక ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగ్‌దీప్ ధన్‌ఖడ్ అధికారిక నివాసాన్ని ఖాళీ చేసిన తర్వాత ఆయనకు దిల్లీలోని లుటియన్స్‌లోని ప్రభుత్వ బంగ్లాను కేటాయిస్తారని సమాచారం. ఇక ప్రభుత్వ ప్రొటోకాల్ ప్రకారం ఆయనకు భద్రత కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. పార్లమెంటు ఉభయ సభల్లోని సభ్యులు ఉప రాష్ట్రపతిని ఎన్నుకుంటారు. ఉప రాష్ట్రపతి ఎన్నికకు పార్లమెంటు–లో ఎన్డీయేకు స్పష్టమైన మెజారిటీ– ఉంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతోపాటు రాజ్యసభలో నామినేటెడ్ సభ్యులకూ ఓటుహక్కు ఉంటుంది. లోక్‌సభలో ప్రస్తుతం 542 మంది సభ్యులు ఉన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని బసీర్‌హాట్ సీటు ఖాళీగా ఉంది. రాజ్యసభలో 240 మంది ఉన్నారు. 5 సీట్లు ఖాళీగా ఉన్నాయి.





# స్వాతంత్ర్య పోరాటంలో కొత్త పుంతలు

- ప్రజలను సమీకరించడంలో తిలక్ విజయం

**ముంబై,జూలై23:** స్వాతంత్ర పోరాటాన్ని కొత్త పుంతలు తొక్కించిన స్ఫూర్తి ప్రదాత లోకమాన్య బాగంగాధర్ తిలక్.. ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకుని రావడంలో ఆయన కృతకృత్యులయ్యారు. 1856, జులై 23 మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో జన్మించారు. స్వాతంత్రోద్యమంలో ఆయన వినాయక ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించి స్వాతంత్రోద్యమ కాంక్షను రగిలించారు. ప్రజలను వినాయక ఉత్సవాల పేరుతో సమీకరించారు. వారిలో విప్లవ చైతన్యాన్ని రగిలించారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితోనే ఇవాళ వినాయక చవితి ఉత్సవాలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి. ప్రజల్లో ఐక్యతకు ఇవి ఎంతగానో దోమదపడ్డాయి. గాంధీజీ దృష్టిలో ఆయన 'ఆధునిక భారత నిర్మాత! నెహ్రూకాయన – 'భారత విప్లవ పిత!' అహింసతో మహాత్ముడు బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడిస్తే... 'ఆలోచన'తో భారతీయులను తట్టిలేపి, తెల్లవారి గుండెల్లో కల్లోలం సృష్టించి... భారతావని నుదిటిన స్వరాజ్య 'హక్కు' తిలకం దిద్దిన బుద్ధిజీవి... బాల గంగాధర్ తిలక్! మనం ఈరోజు వింటున్న ఆత్మనిర్భర్, మేకిన్ ఇండియాను వందేళ్ల కిందటే ఆకాంక్షించిన ఆ దార్శనికుడిగా తిలక్ పేరు గడించారు. ఆయనో తత్వవేత్త, గణితవేత్త, జర్నలిస్టు, రచయిత.. ఉద్యమ కారుడు. తిలక్ దృష్టిలో స్వరాజ్యమంటే కేవలం రాజకీయ స్వాతంత్ర్యం ఒక్కటే కాదు. సాంస్కృతిక, ఆర్థిక స్వాతంత్ర్యం కూడా! సంస్కృతి, విద్య, మీడియా... మూడింటినీ మార్గాలుగా చేసుకొని ప్రజల్ని చైతన్య వంతులను చేయటానికి, భారత జాతీయ అస్థిత్వాన్ని పాదుకొల్ప టానికి కృషి చేశారు తిలక్. ఆత్మనిర్భర్ భారత్... నైపుణ్య భారత్, మేకిన్ ఇండియా...అంటూ ఇప్పుడు మనం ప్రతిరోజూ వినే ఈ పదాల్ని వందేళ్ళ కిందటే మంత్రించారు తిలక్! తన స్వదేశీ అర్థం కేవలం విదేశీ వస్తువులను బాయ్‌కాట్ చేయటమే కాదు... దేశీయంగా మనవాళ్ళు పారిశ్రామికవేత్తలుగా మారాలని, భారత్‌లో తయారీ రంగం విస్తరించాలని కోరుకునే వారు. ఆయనిచ్చిన ఈ స్ఫూర్తితోనే ఈశ్వర్‌దాస్ వర్షిణే పుణె దగ్గర గ్లాస్‌వర్క్స్ ఫ్యాక్టరీ ఆరంభించారు. ముంబైలో జంషెడ్‌జీ టాటాతో కలసి తిలక్ బొంబాయి స్వదేశీ సహకార స్టోర్స్ కంపెనీ మొదలెట్టారు.

# గెలిస్తేనే నిలిచేది

**ఇంగ్లండ్ నాలుగో టెస్టు**
**గాయంతో ఆకాశ్‌దీప్ ఔట్**
**సిరీస్‌పై కన్నేసిన ఇంగ్లండ్**
**ప్రతిష్టాత్మక అండర్సన్-టెండూల్కర్ :**

టెస్టు సిరీస్‌లో భారత్, ఇంగ్లండ్ మధ్య కీలక పోరుకు రంగం సిద్ధమైంది. బుధవారం నుంచి ఇరు జట్ల మధ్య మాంచెస్టర్ వేదికగా నాలుగో టెస్టుకు తెరలేవనుంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-2తో వెనుకంజలో ఉన్న టీమ్‌ఇండియా.. గెలిస్తేనే నిలిచే పరిస్థితిని ఎదుర్కొంటున్నది. లార్డ్స్ టెస్టులో పోరాడి ఓడిన గిల్‌సేన.. మాంచెస్టర్‌లో ఏండ్లుగా ఊరిస్తున్న విజయాన్ని ఒడిసిపట్టుకోవాలని చూస్తున్నది. ఓవైపు గాయాలు వేధిస్తున్న వేళ తుది జట్టు కూర్పుపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. స్టార్ పేసర్ బుమ్రా బరిలోకి దిగేది ఖరారు కాగా, వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ పూర్తిగా కోలుకోవడం టీమ్‌ఇండియాకు గొప్ప ఉపశమనంగా మారాయి. అడ్డంకులను అధిగమిస్తూ మరో మ్యాచ్ మిగిలుండగానే సిరీస్‌ను సమం చేస్తుందా లేక కోల్పోతుందా అన్నది ఆసక్తికరం. లార్డ్స్ టెస్టు విజయమిచ్చిన ఆత్మవిశ్వాసంతో ఉన్న ఇంగ్లండ్ అదే జోష్‌తో భారత్‌కు చెక్ పెట్టాలని చూస్తున్నది. మాంచెస్టర్: ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో మరో పోరుకు సమయం ఆసన్నమైంది. బుధవారం నుంచి భారత్, ఇంగ్లండ్ నాలుగో టెస్టులో తలపడనున్నాయి. టెస్టు ఫార్మాట్ గొప్పతనాన్ని చాటుతూ, అభిమానులను మునివేళ్లపై నిలబెడుతూ ఇరు జట్లు సిరీస్‌లో హోరాహోరీగా తలపడుతున్నాయి. లార్డ్స్ టెస్టులో విజయం కోసం టీమ్‌ఇండియా కడదాకా పోరాడి ఓడితే తమకు అచ్చొచ్చిన మైదానంలో ఇంగ్లండ్ చారిత్రక విజయాన్ని ఖాతాలో వేసుకుంది. ఇక తమకు పెట్టని కోటగా భావించే ఓల్డ్ ట్రాఫోర్డ్‌లోనూ ఇంగ్లండ్ విజయపతాక ఎగురవేయాలని చూస్తున్నది. గాయపడ్డ స్పిన్నర్ షోయబ్ బషీర్ స్థానంలో లియామ్ డాసన్‌ను తీసుకున్న ఇంగ్లండ్ ఇప్పటికే తుది జట్టును ప్రకటించి ఒకింత పైచేయిలో ఉన్నది. మరోవైపు సిరీస్‌లో 1-2తో వెనుకంజలో ఉన్న టీమ్‌ఇండియాను ప్లేయర్ల గాయాలు వేధిస్తున్నాయి. ఆల్‌రౌండర్ నితీశ్‌కుమార్‌రెడ్డి ఇప్పటికే సిరీస్‌కు దూరం కాగా, గజ్జల్లో గాయంతో ఆకాశ్‌దీప్, ఒక వేళ శార్దుల్‌ను తీసుకుంటే జడేజా,చేతి గాయంతో అర్ష్‌దీప్‌సింగ్ నాలుగో టెస్టు నుంచి నిష్క్రమించారు. వీరి గైర్హాజరీలో యువ పేసర్ అన్షుల్ కంబోజ్ జట్టుకు ఎంపిక కాగా, తుది జట్టు ఎలా ఉండబోతున్నది అనేది అందరి మెదళ్లను తొలుస్తున్నది. అన్షుల్ అరంగేట్రంయువ పేసర్ అన్షుల్ అరేంగేట్రం ఖాయంగా కనిపిస్తున్నది. గాయంతో ఆకాశ్‌దీప్..నాలుగో టెస్టుకు ఫిట్‌నెస్ పరీక్షలో ఫెయిల్ కాగా, దేశవాళీతో పాటు ఇటీవల భారత్ 'ఏ' తరపున ఆకట్టుకున్న అన్షుల్ తుది జట్టుకు ఆడే అంచనాలు బలంగా ఉన్నాయి. రెండు రోజుల క్రితమే జట్టుతో కలిసిన ఈ 24 ఏండ్ల హర్యానా పేసర్ అటు చీఫ్ కోచ్ గౌతం గంభీర్‌తో పాటు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌ను ఆకట్టుకున్నాడు. బంతిని ఇరువైపులా స్వింగ్ చేసే సామర్థ్యంతో పాటు లోయార్డర్‌లో ఉపయుక్తమైన బ్యాటింగ్ అన్సుల్‌కు అదనపు బలం కానుంది. ఇదిలా ఉంటే పేస్ దళానికి బుమ్రా, సిరాజ్ నాయకత్వం వహించనుండగా, ఆల్‌రౌండర్ నితీశ్ స్థానంలో శార్దుల్ ఠాకూర్ లేదా చైనామన్ స్పిన్నర్ కుల్దీప్‌యాదవ్ తుది జట్టులోకి వచ్చే అవకాశముంది. ఒక వేళ శార్దుల్‌ను తీసుకుంటే జడేజా, వాషింగ్టన్ సుందర్ రూపంలో టీమ్‌ఇండియా బ్యాటింగ్ బలంగా కనిపిస్తున్నది. ఇక టాపార్డర్ విషయానికొస్తే ఓపెనర్లుగా జైస్వాల్, రాహుల్ ఖాయం కాగా, వరుసగా విఫలమవుతూ వస్తున్న కరణ్ నాయర్‌కు మరో అవకాశమిస్తారా లేక సాయి సుదర్శన్‌ను తీసుకుంటారా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఒకవేళ కరణ్‌ను కొనసాగించాలంటే సుదర్శన్ మరోమారు బెంచ్‌కు పరిమితం కాక తప్పదు. ఆరంభాలను భారీ స్కోర్లుగా మలువడంలో విఫలమవుతున్న నాయర్ రీఎంట్రీ ఆశించిన స్థాయిలో లేకపోవడం మేనేజ్‌మెంట్‌ను కలవరపెడుతున్నది. మిడిలార్డర్‌లో కెప్టెన్ గిల్‌కు తోడు పంత్, జడేజా సూపర్ ఫామ్‌మీద ఉండటం టీమ్‌ఇండియాకు కొండంత బలం కానుంది. ముగిసిన మూడు టెస్టుల్లో 600కు పైగా పరుగులతో కొనసాగుతున్న గిల్‌తో పాటు పంత్, జడేజా బ్యాట్లు ఝులిపిస్తే భారత్‌కు తిరుగుండకపోవచ్చు. డాసన్ రీఎంట్రీ:గాయపడ్డ షోయబ్ బషీర్ స్థానంలో లియామ్ డాసన్‌ను ఇంగ్లండ్ తమ తుది జట్టులోకి తీసుకుంది. దాదాపు ఏడేండ్ల తర్వాత తిరిగి జట్టులోకి వచ్చిన డాసన్ ఏకైక స్పిన్నర్‌గా కొనసాగనున్నాడు. బజ్‌బాల్ ఎరాలో ప్రత్యర్థిపై ఆధిపత్యం ప్రదర్శించేందుకు ముందుగానే తుది జట్టును ప్రకటిస్తున్న ఇంగ్లండ్..పెద్దగా మార్పులేమి లేకుండానే బరిలోకి దిగుతున్నది. జాక్ క్రాలీ, డకెట్, ఒలీపోప్ ఫామ్ కలవరపెడుతున్నా..రూట్,బ్రూక్, స్మిత్ రాణించడంతో ఇంగ్లండ్‌కు ఇబ్బందులు ఎదురు కావడం లేదు. కెప్టెన్ బెన్ స్టోక్స్‌ను జట్టును ముందుండి నడిపిస్తున్నాడు. అటు బ్యాటింగ్‌కు తోడు బౌలింగ్‌లో జట్టుకు కీలకంగా మారుతున్నాడు. ఆర్చర్ చేరికతో పేస్ దళం పదునెక్కగా, క్రిస్ వోక్స్, బ్రెండన్ కార్స్ మంచి టచ్‌లో ఉన్నారు. మాంచెస్టర్‌లో ఇప్పటి వరకు భారత్ 9 టెస్టులాడితే నాలుగింటిలో ఓడి, ఐదు మ్యాచ్‌లు డ్రా చేసుకుంది.



# ఇందుకే క్రికెట్ దేవుడు అయ్యాడు





ఇంగ్లాండ్‌తో లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టులో టీమిండియా గెలవాల్సిన మ్యాచ్‌లో ఓడిపోయింది. కేవలం 193 పరుగుల లక్ష్య ఛేదనలో భారత జట్టు విఫలమైంది. అయితే తాజాగా ఈ విషయంపై ఇంగ్లాండ్ మాజీ పేసర్ స్టీవ్ హార్మిసన్ స్పందిస్తూ టీమిండియాపై విమర్శలు గుప్పించాడు. భారత ఓటమికి ముఖ్యంగా నమ్మకమైన ఛేజింగ్ మాస్టర్ అయిన విరాట్ కోహ్లీ లాంటి ప్లేయర్ టీమిండియాలో లేకపోవడమే అని హార్మిసన్ అభిప్రాయపడ్డాడు. అయితే కోహ్లీ తన కెరీర్‌లో విదేశాల్లో తొమ్మిది సార్లు మాత్రమే రెండో ఇన్నింగ్స్‌లో ఛేజింగ్‌కు దిగాడు. అందులో ఒకే ఒక్క అర్ధ సెంచరీతో 41.60 సగటుతో 208 పరుగులు చేశాడు. ఈ విషయంలో కోహ్లీ కంటే సచిన్ చాలా మెరుగ్గా ఉన్నాడు. సచిన్ ఆడిన కాలంలో చివరి ఇన్నింగ్స్‌లో టీమిండియా 200 అంత కంటే ఎక్కువ పరుగులను 10 సార్లు ఛేదించింది. వీటిలో సచిన్ 8 సార్లు భాగం అయ్యాడు. 2001 నుండి 2013లో టెండూల్కర్ రిటైర్మెంట్ ప్రకటించే వరకు 200 పరుగులకు పైగా ఛేజింగ్‌లలో టీమిండియా మెరుగైన జట్లలో ఒకటిగా నిలిచింది. మొత్తం 35 సార్లు టీమిండియా నాల్గవ ఇన్నింగ్స్‌లో 200 కంటే ఎక్కువ పరుగులు ఛేజింగ్ చేయాల్సి వచ్చింది. వాటిలో భారత్ 9 విజయాలు సాధించింది. ఆ కాలంలో ఇది అన్ని టీమ్స్ కంటే ఎక్కువ. ఈ 9 టెస్టుల్లోంచి 8 టెస్టుల్లో సచిన్ ఆడాడు. అన్ని మ్యాచ్‌లు అతనే గెలిపించాడని కాదు కానీ, వాటిలో ఒక సెంచరీ, నాలుగు హాఫ్ సెంచరీలతో 88.8 సగటుతో 444 పరుగులు సాధించాడు. 2008 ఇంగ్లాండ్ నిర్దేశించిన 387 పరుగులను ఛేజ్ చేయడంలో సచిక్ కీలక్ ఇన్నింగ్స్ ఆడాడు. 103 పరుగులతో నాటౌట్‌గా నిలిచి మ్యాచ్ గెలిపించాడు. ఇక సచిన్ టెండూల్కర్ తర్వాత టీమిండియా కేవలం 2021లో ఆస్ట్రేలియాతో గబ్బా వేదిక జరిగిన టెస్టులో 300 కంటే ఎక్కువ పరుగులు ఛేజ్ చేసి గెలిచింది. సో ఓవరాల్‌గా టెస్టుల్లో అందులోనా విదేశాల్లో నాలుగో ఇన్నింగ్స్‌లో ఛేజింగ్ చేయాల్సి వస్తే కోహ్లీ కంటే సచిన్ మెరుగైన ప్రదర్శన కనబర్చాడు.

# వాట్సాప్‌లో కుప్పలు తెప్పలుగా మెసేజ్‌లు వస్తున్నాయా




వాట్సాప్ యూజర్లకు మెటా కంపెనీ గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది యూజర్ల కోసం ఎప్పటికప్పుడు సరికొత్త ఫీచర్స్‌ను పరిచయం చేస్తుంటుంది. వాట్సాప్‌లో కుప్పలు తెప్పలు సందేశాలు వస్తుంటాయి. వాటన్నింటిని చదవడం ఇబ్బందికరంగా మారుతున్నది. ఈ క్రమంలోనే సరికొత్తగా వాట్సాప్‌కు 'క్విక్ రీక్యాప్' పేరుతో కొత్త ఏఐ ఎనేబుల్డ్ ఫీచర్‌ను జోడించబోతున్నది. దాంతో యూజర్లు చదవలేని మల్టిపుల్ మెస్సేజెస్ ముఖ్యాంశాలను తెలుసుకునే అవకాశం ఉంటుంది. అంటే ఒక్కో మెసేజ్‌ను చదవాల్సిన అవసరం లేకుండా అన్నింటిని కలిపి ముఖ్యాంశాలను అందిస్తుంది. ప్రస్తుతం ఈ ఫీచర్ వాట్సాప్ ఆండ్రాయిడ్ బీటా వెర్షన్ 2.25.21.12లో బీటా టెస్టర్లకు అందుబాటులో ఉందని వాట్సాప్ ట్రాకర్ వాబీఇన్ఫో తెలిపింది. క్విక్ రీక్యాప్ ఫీచర్ అంటే వాట్సాప్ చాలాకాలంగా వాట్సాప్‌కు దూరంగా ఉన్న.. మల్టిపుల్ చాట్స్‌లో వచ్చిన అన్‌రీడ్ మెస్సేజెస్‌ను చదవాల్సిన యూజర్లకు ఈ ఫీచర్ ప్రత్యేకంగా చాలా ఉపయోగకరంగా ఉండనున్నది. ఇది వాట్సాప్‌లో ఇప్పటికే ఉన్న 'మెస్సేజెస్ సమరీస్' ఫీచర్‌పై ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం యూఎస్‌లో చాట్ సారంశాన్ని చూపించే ఫీచర్ అందుబాటులో ఉంది. కానీ, క్విక్ రీక్యాప్ ఫీచర్ దాని కంటే చాలా అడ్వాన్స్‌డ్‌గా ఉంటుంది. వినియోగదారులు ఒకేసారి ఐదు చాట్‌లను ఎంచుకొని ఏఐ ద్వారా ప్రతి చాట్ సంక్షిప్త సమాచారాన్ని పొందే అవకాశం ఉంటుంది. వాటి మెస్సేజ్ థ్రెడ్‌ల ద్వారా మళ్లీ మళ్లీ స్క్రోల్ చేయకుండా ఉంటుంది. ఈ ఫీచర్‌ను ఎలా ఉపయోగించాలి షేర్ చేసిన స్క్రీన్‌షాట్ ప్రకారం, యూజర్లు 'చాట్స్' ట్యాబ్‌లోకి వెళ్లి ఒక్కటి కాదు.. ఒకేసారి ఎన్నో చాట్స్‌ను సెలెక్ట్ చేయొచ్చు. ఎగువ కుడి వైపున పైభాగంలో ఉన్న త్రీ-డాట్ మెనూను టాప్ రైట్‌లో టాప్ చేస్తే.. అక్కడ అనే ఆప్షన్ కనిపిస్తుంది. దాన్ని సెలెక్ట్ చేస్తే, మెటా రూపొందించిన మెసేజెస్‌ను విశ్లేషించి, ప్రతి చాట్‌కి చిన్న సమరీని చూపిస్తుంది. ఇలానే యూజర్లకు మెసేజ్ కంటెంట్ త్వరగా అర్థమయ్యేలా చేసి.. అవసరమైన సమాచారం త్వరగా అందించడమే ఈ ఫీచర్ ఉద్దేశ్యం. సెక్యూరిటీ. ఈ ఫీచర్ మెటా 'ప్రైవేట్ ప్రాసెసింగ్' టెక్నాలజీ ఆధారంగా పని చేస్తుంది. యూజర్ల ప్రైవసీ పూర్తిగా రక్షణ ఉంటుందని నివేదిక పేర్కొంది. ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్, సెక్యూర్ ఎంక్లేవ్, ఐసోలేటెడ్ కంప్యూటేషన్ వంటి టెక్నాలజీలతో మెసేజెస్ పూర్తిగా సురక్షితంగా ఉండేలా చూసుకుంటారు. అంటే మీ ఒరిజినల్ మెసేజ్ కానీ, రూపొందించిన సమరీ కానీ ఏ పరిస్థితుల్లోనూ మెటా, వాట్సాప్ వాటిని చూడలేవు. ఇది యూజర్ల గోప్యత కోసం తీసుకున్న ప్రధాన జాగ్రత్తల్లో ఒకటి. కొత్త ఫీచర్ పూర్తిగా ఆప్షనల్ మాత్రమే డిఫాల్ట్‌గా ఉండదు. సెట్టింగ్స్‌లోకి వెళ్లి యూజర్లు మాన్యువల్‌గానే ఎనేబుల్ చేసుకోవాల్సి ఉంటుంది. దాంతో పాటు 'అడ్వాన్స్‌డ్ చాట్ ప్రైవసీ' సెట్టింగ్ వర్తించే చాట్‌లను ఈ ఫీచర్ ఆటోమేటిక్‌గా మినహాయిస్తుంది. టెక్నాలజీ ఆధారంగా పని అంటే ప్రైవసీ చాట్స్‌పై ఈ ఫీచర్ పనిచేయదు. యూజర్ల కంట్రోల్, గోప్య త, సెక్యూరిటీ అన్నింటినీ పెట్టుకుని ఈఫీచర్‌రూపొందించినట్లుగా తెలుస్తున్నది.

# వన్డే సిరీస్‌ను నెగ్గిన టీమిండియా ఆఖరి
# వన్డేలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సెంచరీ




ఇంగ్లండ్ పర్యటనలో భారత మహిళల జట్టు అద్భుతంగా రాణించి మూడు వన్డేల సిరీస్‌ను 2-1 తేడాతో కైవసం చేసుకున్నది. ఆతిథ్య జట్టుతో డర్హమ్ వేదికగా మూడో వన్డే జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసి టీమిండియా 50 ఓవర్లకు ఐదు వికెట్ల నష్టానికి 318 పరుగులు భారీ స్కోర్ చేసింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ అద్భుత బ్యాటింగ్ (102 పరుగులు) చేసి కెరీర్‌లో ఏడో శతకాన్ని నమోదు చేసింది. 82 బంతుల్లో 14 ఫోర్ల సహాయంతో 102 పరుగులు చేసింది. జెమీమా రోడ్రిగ్స్ (50 పరుగులు)తో నాలుగో వికెట్‌కు 110 పరుగులు జోడించింది. హర్లీన్ (45), మంధన (45) రాణించారు. చివరలో వికెట్ కీపర్ కం బ్యాటర్ రిచా ఘోష్ 18 బంతుల్లో మూడు ఫోర్లు, రెండు సిక్సర్ల సహాయంతో 38 పరుగులు చేయడంతో టీమిండియా భారీ స్కోర్ సాధించింది. అయితే, 40 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 198 పరుగులు చేసిన టీమిండియా.. చివరి పది ఓవర్లలో ఏకంగా 120 పరుగులు చేసింది. తొలుత 54 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్.. సెంచరీని మిగతా 28 బంతుల్లోనే పూర్తి చేసింది. ఇంగ్లండ్ బౌలర్లు లారెన్ బెల్, లారెన్ ఫైలర్, షార్లెట్ డీన్, సోఫీ ఎక్లెస్టోన్, లిన్సే స్మిత్‌లకు ఒక్కో వికెట్ దక్కింది. టీమిండియా విధించిన 319 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆతిథ్య జట్టు ఇంగ్లండ్ 305 పరుగులకే ఆలౌట్ అయ్యింది. టీమిండియా బౌలర్ క్రాంతి గౌడ్ తొలుత ప్రారంభంలోనే రెండు వికెట్లు తీసి భారత జట్టులో ఉత్సాహం నింపింది. ఆమీ జోన్స్ (4), టామ్సిన్ బ్యూమాంట్ (2) కాంత్రి బౌలింగ్‌లో పెవిలియన్‌కు చేరారు. ఆ తర్వాత ఎమ్మా లాంబ్ (68), నట్ స్కీవర్ బ్రంట్ (98) ఇంగ్లండ్ స్కోర్ బోర్డ్‌ను పరుగులెత్తించారు. మూడో వికెట్‌కు ఇద్దరు 160 పరుగులకుపైగా భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. ఇంగ్లండ్ 170 పరుగుల వద్ద ఎమ్మా లాంబ్‌ను చరణి క్లీన్ బౌల్డ్ చేసి.. ఈ జోడీని విడదీసింది. ఆ తర్వాత నటాలీ స్కీవర్ బ్రంట్‌ను దీప్తిశర్మ పెవిలియన్‌కు పంపింది. నటాలీ తృటిలో సెంచరీ మిస్సయ్యింది. నటాలీ 105 బంతుల్లో 11 ఫోర్ల సహాయంతో 98 పరుగులు చేసి అవుట్ అయ్యింది. ఆ తర్వాత ఆలిస్ డేవిడ్సన్-రిచర్డ్స్ (44), చార్లీ డీన్ (21) రాణించారు. మిగతా బ్యాట్స్‌మెన్ పెద్దగా రాణించకపోతే ఇంగ్లండ్‌కు ఓటమి తప్పలేదు. టీమిండియా బౌలర్లలో క్రాంతి గౌడ్‌కు ఆరు వికెట్లు, దీప్తిశర్మ, శ్రీచరణికి రెండు వికెట్లు దక్కాయి. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్‌ను టీమిండియా 2-1 తేడాతో నెగ్గింది. ఇంతకు ముందు టీ20 సిరీస్‌ను 3-2 తేడాతో గెలిచిన విషయం తెలిసిందే

# కళానిధి మారన్, కేఎఎల్ ఎయిర్‌వేస్‌లకు సుప్రీంకోర్టు
# షాక్ రూ.1300 కోట్ల నష్టపరిహారం తిరస్కరణ





సుప్రీంకోర్టు జూలై 23, 2025న ఇచ్చిన తీర్పుతో కళానిధి మారన్ ఆధ్వర్యంలోని కేఎఎల్ ఎయిర్‌వేస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. స్పైస్‌జెట్ ఎయిర్‌లైన్స్‌పై రూ.1300 కోట్ల నష్టపరిహారం కోరుతూ కేఎఎల్ ఎయిర్‌వేస్ దాఖలు చేసిన అప్పీల్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ తీర్పు ఢిల్లీ హైకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను సమర్థించింది. ఢిల్లీ హైకోర్టు మే 23, 2024న కేఎఎల్ ఎయిర్‌వేస్ క్లెయిమ్‌ను పక్కా ప్రణాళికతో కూడిన జూదం అని, వాస్తవాలను ఉద్దేశపూర్వకంగా దాచడం జరిగిందని పేర్కొంటూ తిరస్కరించింది. మారన్‌కు మరోసారి నిరాశకళానిధి మారన్, స్పైస్‌జెట్ మధ్య 2015 నుంచి ప్రమోటర్ల వివాదం నడుస్తోంది. ఈ వివాదం స్పైస్‌జెట్‌లో మారన్ యాజమాన్య హక్కులు, షేర్ల బదిలీ, ఆర్థిక లావాదేవీల చుట్టూ తిరుగుతోంది. ఆ క్రమంలోనే కేఎఎల్ ఎయిర్‌వేస్, స్పైస్‌జెట్‌పై రూ.1300 కోట్ల నష్టపరిహారం కోరుతూ ఢిల్లీ హైకోర్టులో కేసు వేసింది. అయితే, ఈ క్లెయిమ్‌ను హైకోర్టు తిరస్కరించడంతో, మారన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కానీ, సుప్రీంకోర్టు కూడా హైకోర్టు తీర్పును ధృవీకరించడంతో మారన్‌కు మరోసారి నిరాశే ఎదురైంది. బకాయిలను కూడాగతంలో, ఒక ఆర్బిట్రల్ ట్రిబ్యునల్ కూడా కేఎఎల్ ఎయిర్‌వేస్ రూ.1300 కోట్ల నష్టపరిహారం క్లెయిమ్‌ను తోసిపుచ్చింది. ఈ తీర్పు కేఎఎల్ ఎయిర్‌వేస్‌కు పెద్ద ఎదురుదెబ్బగా నిలిచింది. అయినప్పటికీ, మే 2024లో కళానిధి మారన్, కేఎఎల్ ఎయిర్‌వేస్ మరోసారి స్పైస్‌జెట్ దాని ఛైర్మన్ అజయ్ సింగ్‌పై రూ.1,323 కోట్ల నష్టపరిహారం కోరుతూ కేసు వేశారు. అదనంగా, రూ.353.50 కోట్ల బకాయిలను కూడా వసూలు చేయాలని వారు కోరారు. ఈ కొత్త క్లెయిమ్‌లు కూడా వివాదంలో భాగంగానే ఉన్నాయి. కానీ సుప్రీంకోర్టు తాజా తీర్పు మారన్ ఆశలకు చెక్ పెట్టింది. నెక్స్ట్ ఏంటిస్పైస్‌జెట్, కళానిధి మారన్ మధ్య ఈ వివాదం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ కేసు, ఎయిర్‌లైన్ రంగంలో ఆర్థిక ఒప్పందాలు, వాటాల బదిలీలు, వాటాదారుల మధ్య వివాదాల గురించి మరింత అవగాహన కల్పిస్తోంది. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత, స్పైస్‌జెట్‌కు ఊరట లభించినట్లు కనిపిస్తుంది. కానీ ఈ వివాదం ఇంకా పూర్తిగా సమసిపోయినట్లు లేదు. ఈ క్రమంలో మారన్ తర్వాత ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది.

# అమెరికా-జపాన్ ట్రేడ్ డీల్ ఫిక్స్ లాభాల్లో మార్కెట్లు




జపాన్‌తో ట్రేడ్ డీల్ ఖరారైందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొనడంతో ఆసియా-పసిఫిక్ మార్కెట్లు లాభాల బాటలో సాగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాలు కూడా దేశీయ సూచీలపై పాజిటివ్ ప్రభావం చూపిస్తున్నాయి. మంగళవారం ఒడిదుడుకులు ఎదుర్కొన్నా సూచీలు బుధవారం స్థిరంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో కదలాడుతున్నాయి మంగళవారం ముగింపు (82, 186)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు మూడు వందల పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత కాస్త కిందకు దిగి వచ్చింది. ప్రస్తుతం ఉదయం 10:30 గంటల సమయంలో సెన్సెక్స్ 156 పాయింట్ల లాభంతో 82, 343 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 44 పాయింట్ల లాభంతో 25, 105 వద్ద కొనసాగుతోంది. ఇటీవల ప్రకటించిన లాభాల కారణంగా ఎటర్నల్ షేర్లు మంగళవారం ఆల్ టైమ్ హైకి చేరుకున్నాయి. సెన్సెక్స్‌లో డిక్సన్ టెక్నాలజీస్, ఐఆర్ఎఫ్‌సీ, టాటా మోటార్స్, ఎల్‌టీ ఫైనాన్స్, అదానీ గ్రీన్ ఎనర్జీ షేర్లు లాభాల్లో ఉన్నాయి. లోథా డెవలపర్స్, ఒబెరాయ్ రియాల్టీ, కోల్గేట్, ప్రెస్టీజ్ ఎస్టేట్, ఎమ్ అండ్ ఎమ్ ఫైనాన్సియల్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 176 పాయింట్ల నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 30 పాయింట్ల స్వల్ప లాభంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86.39గా ఉంది.

# పన్ను చెల్లింపుదారులకు అలర్ట్ ఈ మోసాల గురించి హెచ్చరిక




ఇటీవల కాలంలో డిజిటల్ వినియోగం పెరిగిన నేపథ్యంలో సైబర్ మోసాలు కూడా క్రమంగా పుంజుకుంటున్నాయి. ఈ క్రమంలో పన్ను చెల్లింపుదారులు సైతం ఈ మోసాల బారిన పడుతున్నారు. దీంతో పలు రకాల స్కామ్స్ గురించి జాగ్రత్తగా ఉండాలని ఆదాయపు పన్ను శాఖ సూచించింది. ఈ నేపథ్యంలో మీ వ్యక్తిగత వివరాలను మాన్యువల్ వెరిఫికేషన్ చేయాలని మీకు ఆదాయపు పన్ను శాఖ నుంచి ఏదైనా ఈ మెయిల్ వస్తే అప్రమత్తంగా ఉండాలని తెలిపింది. ఎందుకంటే ఆ మెయిల్స్ నకిలీవి, ఫిషింగ్ స్కామ్‌లో భాగంగా వచ్చినవని హెచ్చరించింది. ఫిషింగ్ స్కామ్ అంటే ఏంటిఫిషింగ్ అనేది మోసగాళ్లు ఆదాయపు పన్ను శాఖ వంటి విశ్వసనీయ సంస్థలను అనుకరిస్తూ, మీ బ్యాంక్ వివరాలు, పాస్‌వర్డ్‌లు లేదా క్రెడిట్ కార్డ్ నంబర్ల వంటి వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించే ప్రయత్నం చేస్తారు. వారు ఎక్కువగా వినియోగించే ఈ-మెయిల్స్ లేదా వెబ్‌సైట్‌ల మాదిరిగా ఉండే వాటిని ఉపయోగిస్తారు. కానీ అవి నకిలీవిగా ఉంటాయి.

# ఫ్రెండ్ భర్తతో ప్రేమ పెళ్లి



అందాల భామ హన్సిక మోత్వానీ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. బాలనటిగా కెరీర్ ను మొదలుపెట్టిన ఈ భామ హీరోయిన్ గా స్టార్ హీరోల సరసనా నటించి మెప్పించింది. దేశముదురు సినిమాతో టాలీవుడ్ లో అడుగుపెట్టి.. మొదటి సినిమాతోనే కుర్రకారు గుండెల్లో బబ్లీ బ్యూటీగా ముద్ర వేసుకుంది. ఈ సినిమా తరువాత కుర్ర హీరోల సరసన నటించి టాప్ హీరోయిన్ గా మారాలనుకుంది. కానీ, అది జరగలేదు.ఇక తెలుగును వదిలి తమిళ్ కు వెళ్లిన ఈ బ్యూటీ అక్కడ సినిమాలతో పాటు.. శింబు ప్రేమలో కూడా పడింది. సరే వీరిద్దరూ పెళ్లి చేసుకుంటారేమో అనుకుంటే.. కొన్నేళ్ళకే బ్రేకప్ చెప్పేసుకున్నారు. ఇక అయినా కూడా హన్సిక ధైర్యంగా నిలబడి.. సినిమాలుచేస్తూనే వచ్చింది. బొద్దుగా ఉన్న భామ బక్కచిక్కి మరింత అందంగా తయారయ్యింది. ఇక కెరీర్ లో కొద్దిగా వెనకబడగానే హన్సిక పెళ్లి చేసుకుంది. ఆమె పెళ్లి కూడా పెద్ద చర్చకు దారితీసింది. దానికి కారణం ఈ చిన్నది పెళ్లి చేసుకున్నది తన బెస్ట్ ఫ్రెండ్ భర్తను కాబట్టిహన్సిక తన బెస్ట్ ఫ్రెండ్ భర్త సోహైల్ కతూరియాతో ప్రేమాయణం నడిపి.. చివరకు ఇరు వర్గాల పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకుంది. అది కూడా మాములు పెళ్లి కాదు డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకుంది. అంతేనా వారి ప్రేమ, పెళ్లి అన్ని కలిసి ఒక డాక్యుమెంటరీ కూడా తీసింది. ఇక పెళ్లి తరువాత కూడా హన్సిక సినిమాలు చేస్తూ వస్తుంది. పెళ్ళికి ముందు ఎలా అయితే విజయాలను అందుకలేదో.. పెళ్లి తరువాత కూడా అమ్మడి కెరీర్ అలానే కొనసాగుతుంది.ఇక సినిమాలు వదిలేసి ఈ చిన్నది డ్యాన్స్ షోకు జడ్జిగా కూడా మారింది. ప్రస్తుతం ఒకటి రెండు సినిమాలతో బిజీగా ఉన్న హన్సిక .. భర్తకుదూరంగా ఉంటుంది అన్న వార్త సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య విభేదాలు నడుస్తున్నాయని, భర్తపై కోపంతో ఇంటి నుంచి బయటకు వచ్చిన హన్సిక.. తల్లి దగ్గరే ఉంటుందని, త్వరలోనే విడాకులు తీసుకొనే ఆలోచనలో ఉన్నారని వార్తలు వినిపిస్తున్నాయి.అయితే ఈ విడాకుల వార్తలను సోహైల్ ఖండించాడు. ఈ వార్లో నిజం లేదని, ఇవన్నీ అబద్దాలు అని చెప్పుకొచ్చాడు. కానీ, ఇప్పటివరకు హన్సిక మాత్రం నోరు మెదపలేదు. కనీసం ఎవరైనా అడగడానికి ప్రయత్నించినా కూడా కనీసం సమాధానం ఇవ్వడానికి కూడా ఇష్టపడడం లేదని టాక్. అంత గాఢంగా ప్రేమించి, అంగరంగ వైభవంగా పెళ్లి చేసుకొని.. ముచ్చటగా మూడేళ్లు కూడా కలిసి ఉండలేక విడిపోతుండడం దారుణమని చెప్పుకొస్తున్నారు. మరి ఇందులో నిజమెంత అనేది తెలియాలంటే హన్సిక మౌనం వీడాల్సిందే.

# హరిహర వీరమల్లు పార్ట్ 2 పై
## పవన్ కళ్యాణ్ ఆసక్తికర కామెంట్స్




హరిహర వీరమల్లు క్యారెక్టర్ అనేది పూర్తిగా కల్పితం. దీన్ని రకరకాలుగా, రకరకాల కాలాలతో పోలుస్తూ ప్రచారం చేస్తున్నారు. సర్వాయి పాపన్న కథ అని, మరో వీరుడి కథగా సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. హరిహర వీరమల్లు చిత్ర కథ కృష్ణా నదీ తీరంలో దొరికిన విలువైన కోహినూర్ వజ్రం కులీకుతుబ్ షాల దగ్గర నుంచి మొగలుల వద్దకు ఎలా చేరిందనే విషయాన్ని అంతర్లీనంగా చెబుతుందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ప్రజల కోసం, ధర్మం కోసం పోరాడిన ఓ యోధుడి కథ ప్రేక్షకులను అలరిస్తుందన్నారు. హరిహర వీరమల్లు చిత్ర విడుదల సందర్భంగా మంగళవారం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టి నిర్వహించారు. మీడియా ప్రతినిధులు చిత్ర నిర్మాణంపై అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానాలు ఇచ్చారు. మాటామంతీలో కీలకమైన ప్రశ్నలు%ో% వాటికి పవన్ కళ్యాణ్ సమాధానాలు ఇవీ.హరిహర వీరమల్లు చిత్రం సనాతన ధర్మం అనే కాన్సెప్టును దృష్టిలో పెట్టుకొని చిత్రీకరించిన చిత్రం అనుకోవచ్చా.. సొంత తమ్ముణ్ణి సైతం అత్యంత క్రూరంగా చంపిన ఔరంగజేబు వంటి క్రూరమైన మొగల్ చక్రవర్తి దాష్టీకాలను చూపించిన సినిమా. ధర్మం కోసం పోరాడిన యోధుడి సినిమా. హిందువుగా బతకాలంటే పన్ను కట్టాల్సిన పరిస్థితిలో ధర్మాన్ని కాపాడేందుకు చేసే ఉప ముఖ్యమంత్రిగా ఇటు సినిమాలు, అటు పాలన, మరోపక్క రాజకీయాలు చేయడం ఇబ్బందిగా అనిపించడం లేదా..?రాజకీయాలకే నా జీవితంలో మొదటి ప్రాధాన్యం ఇస్తాను. దాని తర్వాత సినిమాలు. నాకు వచ్చింది సినిమాల్లో నటించడమే. నాకు అన్నం పెట్టింది, బతుకుదెరువు ఇచ్చింది సినిమాలే.గతంలో ఎన్నడూ లేనట్లుగా ఈ సారి హరిహర వీరమల్లు కోసం ప్రత్యేకంగా ప్రమోషన్లకు దిగారు. ఈ మార్పుకు గల కారణం..? ఈ సినిమా చాలా ప్రత్యేకమైంది. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని చిత్ర నిర్మాణం సాగింది. ప్రకృతి విపత్తులు, మానవ విపత్తులు, రాజకీయ విపత్తులను తట్టుకొని నిలబడింది. నిర్మాతలు చాలా విషయాల్లో గుండె ధైర్యంతో నిలబడ్డారు. ఇంత ధైర్యంగా నిలబడిన నిర్మాతకు అండగా నిలబడటం నా కర్తవ్యంగా భావించాను. ప్రమోషన్లు చేయడం నా బాధ్యతగా భావించాను.ఈ సినిమా చేస్తున్నపుడు అనేక ఇబ్బందులు పడినట్లున్నారు..? సినిమా నిర్మాణ సమయంలో రాజకీయంగా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నాను. విశాఖలో నన్ను హోటల్ లో నిర్బంధించడం వంటి కీలకమైన పరిణామాలు జరిగాయి. అలాగే నా సినిమా టిక్కెట్లను రూ.10, రూ.15లకు తగ్గించి గత పాలకులు ఇబ్బందులు పెట్టారు. సీమలో ఎవరికైనా పగలు ఉంటే చీని చెట్లను నరికి వారి ఆర్థిక మూలాలపై రాజకీయాలకే నా జీవితంలో మొదటి ప్రాధాన్యం ఇస్తానుదెబ్బతీసే అలవాటు ఉన్న గత పాలకుల ఆలోచన విధానాలతో నాతో సినిమాలు చేసిన నిర్మాతలు చాలా నష్టపోయారు. నన్ను పూర్తిగా దెబ్బతీయడానికి నానా రకాల ప్రయత్నాలు జరిగాయి. ఇలా అన్ని విషయాలను అధిగమించి ఇప్పుడు ఈ చిత్రం బయటకు రావడం ఆనందంగా ఉంది.ఈ సినిమా మొదలు పెట్టినప్పుడున్న పరిస్థితులు, ఇప్పుడున్న పరిస్థితులు భిన్నంగా అనిపించాయా.%-% సినిమా చేయడమే పెద్ద సంఘర్షణ. దీన్ని నిత్యం అనుభవిస్తూనే ముందుకు వెళతాం. ఈ చిత్ర నిర్మాణంలోనే ఎన్నో సంఘర్షణలు ఎదుర్కొన్నాం.మీ సినిమాలకు గత ప్రభుత్వంలో తక్కువ ధరకు టిక్కెట్లు అమ్మితే, ఇప్పుడు టిక్కెట్ రేట్లు పెరిగిన విషయాన్ని ఎలా చూస్తారు..?%-% అన్ని సినిమాలకు పెరిగినట్లుగానే నా సినిమాకు పెరిగాయి. కేవలం నా సినిమాకు ప్రత్యేకంగా టిక్కెట్ రేట్ల పెంపు ఇవ్వలేదు. నిర్మాతల కష్టం, వారి శ్రమ అన్ని పరిగణనలోకి తీసుకొని సినిమాలకు టిక్కెట్ రేట్ల పెంపునకు ప్రభుత్వం అనుమతి ఇస్తోంది.ప్రస్తుతం డిప్యూటీ సీఎం అయిన తర్వాత వస్తున్న మొదటి చిత్రం ఇది. దీన్ని మీ తోటి సహచరులైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మంత్రులకు చూపిస్తారా..?%-% నాకు ఇప్పటి వరకు ఈ ఆలోచన రాలేదు. మంచి సూచన చేశారు. కచ్చితంగా నా సహచరులైన ప్రజాప్రతినిధుల కోసం ప్రత్యేకంగా షో వేసే ఏర్పాటు చేస్తాను.పోరాటం ఈ సినిమాలో చూపించాం.

# రజనీకాంత్ కూలీ నుంచి
## 'పవర్‌హౌస్' సాంగ్ విడుదల





సూపర్‌స్టార్ రజనీకాంత్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన 'కూలీ' చిత్రం నుంచి తాజాగా 'పవర్‌హౌస్' అనే మూడవ పాట విడుదలైంది. ఈ పాట లిరికల్ వీడియోను హైదరాబాద్‌లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో గ్రాండ్‌గా విడుదల చేశారు మేకర్స్. ఈ 'పవర్‌హౌస్' పాటకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించడమే కాకుండా, అరివుతో కలిసి ఆలపించారు. మాస్ బీట్స్, ర్యాప్ స్టైల్‌తో ఈ పాట శ్రోతలను ఉర్రూతలూగిస్తోంది. విడుదలైన కొద్ది గంటల్లోనే యూట్యూబ్‌లో మిలియన్ల వ్యూస్ సాధించి, చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ఇప్పటికే ఈ సినిమా నుండి "చికిటు", "మోనికా" అనే రెండు పాటలు విడుదలై సూపర్ రెస్పాన్స్ తెచ్చుకున్నాయి.లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ భారీ చిత్రంలో రజనీకాంత్‌తో పాటు నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, శ్రుతి హాసన్, అమీర్ ఖాన్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. పూజా హెగ్డే ఒక ఐటెం సాంగ్‌లో నర్తించనున్నారని తెలుస్తోంది. కళానిధి మారన్ సన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# అల్లు అర్జున్ ఎక్కడున్నావ్: పూజా హెగ్డే



ఐకాన్ స్టార్ అల్లు అర్జన్‌ను ఉద్దేశించి హీరోయిన్ పూజా హెగ్డే పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. 'అల్లు అర్జున్ ఎక్కడున్నావ్' అంటూ ఆమె తన ఇన్?స్టా స్టోరీలో పోస్ట్ చేసింది. ఇది సోషల్ మీడియాలో విపరీతంగా చక్కర్లు కొట్టింది. ఈ పోస్టుకు అల్లు అర్జున్ సైతం ఇన్?స్టా స్టోరీలో రిప్లే ఇవ్వడంతో అభిమానులు ఆ పోస్టును స్క్రీట్ షాట్ తీసి సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. ఇంతకీ పూజా హెగ్డే ఏ సందర్భంలో ఈ పోస్టు పెట్టిందో ఇప్పుడు తెలుసుకుందాం.2017లో విడుదలై భారీ విజయాన్ని సాధించిన 'దువ్వాడ జగన్నాథం' (డీజే) చిత్ర బృందం సోమవారం రీ యూనియన్ నిర్వహించింది. ఈ మీట్?కు దర్శకుడు హరీష్ శంకర్, సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్, సినిమాటోగ్రాఫర్ అయ్యనక బోస్, హీరోయిన్ పూజా హెగ్డే కలుసుకున్నారు. ఈ రీ యూనియన్?కు సంబంధించిన ఫొటోను హీరోయిన్ పూజా హెగే తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. కానీ, అయితే హీరో అల్లు అర్జున్ లేరు. దీంతో ఫొటోలో బన్నీని ట్యాగ్ చేస్తూ 'అల్లు అర్జున్ ఎక్కడున్నావ్' క్యాప్షన్ రాసుకొచ్చింది పూజా హెగ్డే. దీనికి స్పందించిన బన్నీ- 'నెక్స్ట్ టైమ్ ఫర్ షూర్' అంటూ తన ఇన్‌స్టా స్టోరీలో రిప్లే ఇచ్చారు. ప్రస్తుతం బన్నీ కుటుంబంతో కలిసి అమెరికాలో హాలీడేలో ఉన్నట్లు తెలుస్తుంది. దీంతో ఆయన రీ యూనియన్ కు హాజరుకాలేకపోయినట్లు సమాచారం.డీజేవినోదంతో పాటు సందేశంఈ సినిమాలో బన్నీ రెండు షేడ్స్ ఉన్న పాత్రల్లో కనిపించారు. శాంతంగా గుడిలో పూజలు చేస్తున్న బ్రాహ్మణుడిగా, మరొకవైపు అవినీతి పరులపై పోరాటం చేసే డీజేగా కనిపించారు. ఈ రెండు విభిన్న పాత్రల మధ్య సాగిన కథ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. పూజా హెగ్డే హీరోయిన్?గా ఆకట్టుకోగా, దేవిశ్రీ ప్రసాద్ అందించిన సంగీతం సినిమాకు బలాన్ని ఇచ్చింది. హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపుదిద్దుకున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.150 కోట్లకు పైగా వసూలు చేసి బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. డీజే అభిమానులు మాత్రం ఈ టీమ్‌తో మరొక మ్యాజిక్‌ను తెరపై చూడాలని ఎదురుచూస్తున్నారు. అలాగే, ఈ చిత్రం రీ రిలీజ్ అయితే బాగుంటుందని బన్నీ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

# 25 ఏళ్ల కెరీర్ గిఫ్ట్ గా వార్ -2




బాలీవుడ్ సూపర్‌స్టార్ హృతిక్ రోషన్, టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఇద్దరూ తమ 25 ఏళ్ల సినీ ప్రయాణాన్ని పూర్తి చేసుకుంటున్న సందర్భంగా 'వార్ 2' ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు యశ్ రాజ్ ఫిల్మ్ సంస్థ వెల్లడిం చింది. వేర్వేరు ఇండస్ట్రీలకు చెందిన స్టార్ హీరోలు ఒకే సిని మాలో కుదరడం అరుదైన విషయం అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రం ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా ట్రైలర్ ను ఈ నెల 25న విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ తొలి సారిగా ఒకే స్క్రీన్‌పై కనిపించనున్న ఈ మల్టీ-స్టారర్ ప్రాజెక్ట్‌కి ఇప్పటికే భారీ హైప్ ఉంది. మరోవైపు, కియారా అద్వానీ కథానాయికగా నటిస్తోంది. వేర్వేరు ఇండస్ట్రీలకు చెందిన స్టార్ హీరోలు ఒకే సినిమాలో కుదరడం అరుదైన విషయం అని నిర్మాణ సంస్థ పేర్కొంది. ఈ హీరోలు ఇద్దరు నటన రంగంలో 25 ఏళ్ళు పూర్తి చేసుకుంటున్న తరుణంలో ట్రైలర్ ను అభిమానులకు గిఫ్ట్ గా ఇవ్వాలని యశ్ రాజ్ ఫిల్మ్ నిర్ణయించిందట. హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా పోస్ట్ లో "2025లో ఇండియన్ సినిమాలో ఇద్దరు ఐకానిక్ హీరోలు 25 ఏళ్ల సెలబ్రేషన్స్ చేసుకోవడం గొప్ప విషయం. ఇది లైఫ్‌టైమ్‌లో ఒకరి మాత్రమే వస్తుంది. ఆ అవకాశం యశ్ రాజ్ సంస్థకు దక్కింది" అని నిర్మాణ సంస్థ పేర్కొంది.

# సినిమా చూసి తెగ ఏడుస్తున్న జనాలు



ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కడ చూసిన ఓ సినిమా పేరు మారుమోగుతుంది. ఆ మూవీ చూస్తూ థియేటర్లలో జనాలు చేస్తున్న నాటకాలు, హడావిడి మాములుగా లేదు. గుండెలు బాదుకుంటూ తెగ ఏడుస్తున్నారు.. స్పృహ తప్పి పడిపోతున్నారు. ఇక మరికొందరు మాత్రం ఏకంగా సెలైన్ బాటిల్ పెట్టుకుని మరీ సినిమాకు వస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోస్ ఇప్పుడు నెట్టింట తెగ వైరలవుతున్నాయి. దీంతో ఈ సినిమాకు కావాల్సినంత పబ్లిసిటీ వచ్చేస్తుంది. సినిమా నచ్చి కొందరు థియటేర్లకు వెళ్తుంటే.. అసలు ఈ మూవీ కథేందీ అంటూ మరికొందరు వెళ్తున్నారు. మొత్తానికి స్టార్ హీరోహీరోయిన్స్ లేకపోయినా బాక్సాఫీస్ వద్ద దుమ్మురేపుతుంది ఈ మూవీ. పెద్దగా ప్రచారం చేయకపోయినా ఇప్పటివరకు రూ.100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. జూలై 18న విడుదలై ప్రస్తుతం థియేటర్లలో భారీ రస్పాన్స్ తో దూసుకుపోతుంది. ఇంతకీ ఈ మూవీ ఏంటీ.. ? అసలు ఈ మూవీలో ఏముందో తెలుసుకుందామా.పెద్ద హీరోహీరోయిన్స్ లేరు అగ్ర దర్శకుడు కాదు.. అలాగే భారీగా ఫైట్స్ లేవు.. అంతకు మించిన డైలాగ్స్ లేవు.. ఇక భారీ బడ్జెట్.. కళ్లు చెదిరే విజువల్ ఎఫెక్ట్ అసలే లేదు.. అయిన ప్పటికీ బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతుంది ఈ మూవీ. అందుకు ఒకే ఒక్క రీజన్ ఎమోషన్. ప్రేక్షకుల హృదయాలను తాకే ఎమోషన్. అయితే ఇప్పటి వరకు భారతీయ సినిమా ప్రపంచంలో అంతకు మించిన ఎమోషనల్ ప్రేమకథలు అద్భుతమైన లవ్ స్టోరీస్ చాలా వచ్చాయి. ఈ సినిమా వాటికి మించిన స్టోరీ అయితే కాదు.. సంగీతమంటే ప్రాణమున్న ఓ యువకుడు ఎలాగైనా మ్యూజిక్ కంపోజర్ కావాలనుకుంటాడు. అతడిని ఒకసారి చూసిన జర్నలిస్ట్.. లిరిసిస్ట్ అమ్మాయి ఇష్టపడుతుంది. వారిద్దరి మధ్య స్నేహం ప్రేమగా మారుతుంది.ఇద్దరూ సంతోషంగా ఉంటున్న సమయంలోనే వాణీ బాత్రా (కథానాయిక)ను ప్రేమ పేరుతో గతంలో మోసం చేసిన వ్యక్తి మళ్లీ ఆమె జీవితంలోకి వస్తాడు. అప్పటికే మానసిక సమస్యలతో ఇబ్బందిపడుతున్న వాణి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది.. ఆ వ్యక్తి రాకతో వీరిద్దరి మధ్య ఎలాంటి పరిస్థితి తలెత్తుతాయి.. చివరకు వాణీ బాత్రా ఎవరిని వివాహం చేసుకుంటుంది అనేది సినిమా. ఇందులో అహాన్ పాండే, అనీత్ పడ్డా ప్రధాన పాత్రలలో నటించారు. ఈ సినిమాలో యాక్టర్స్ నటన, బ్యాగ్రౌండ్ మ్యూజిక్, సాంగ్స్ హృదయాలను హత్తుకుంటాయి. ఇదొక ఫీల్ గుడ్ స్టోరీ.ఓవైపు ఈ సినిమా చూస్తూ యూత్ తెగ ఏడుస్తున్నారు. స్పృహతప్పి పడిపోతున్నారు. సినిమా బాగుందంటూ ఆకాశానికి ఏత్తేస్తున్నారు. మరోవైపు ఈ మూవీ అచ్చం ఆషికీ 2 సినిమాలా ఉందని అంటూ కామెంట్స్ చేస్తున్నారు కొందరు. అయితే ఈ రెండు చిత్రాలకు దర్శకుడు ఒకరే కావడం గమనార్హం. అతడే మోహిత్ సూరి. మొత్తానికి ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన సైయారామాత్రంభారీ దూసుకుపోతుంది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794